కాబట్టి ఒక పరిమితి నిర్ణయించి, దానిప్రకారం Land Improvement Loans యివ్వాలి, తక్కావీబుణాలు, అగ్రికల్చరల్ అప్పులు, Manure Loans ఇవన్నీకూడ వ్యవసాయశాఖవారు ఇస్తున్నారు. వసూలుచేయడం రెవిన్యూ డిపార్టుమెంటువారు. ఇందులో ఎక్కువ బాధ్యత రెవిన్యూ డిపార్టుమెంటుకున్నది. వసూలు చేసేటప్పుడు రెవిన్యూశాఖవారు చాలా బాధలు పడుతున్నారు. ఒకే రైతుకు అనేక రకాలైన loans యిస్తున్నారు. తక్కావీలోన్లు, ఎద్దులను కొనుక్కోవడానికి బండికొనుక్కోడానికి అప్పులు, ఈవిధంగా ఒకేవ్యక్తి రెండు, మూడు రకాలైన అప్పులు తీసుకొంటున్నాడు. తిరిగి ఇచ్చేటప్పుడు చాలా బాధలుపడుతున్నారు. వారికి సరిగా తెలియక, ఆర్థిక దుస్థితినిబట్టి అన్ని అప్పులు తీసుకుంటున్నారు. తిరిగి కట్టేటప్పుడు చాలా బాధపడుతున్నారు. Demand వచ్చినప్పుడు అతని ఆస్థిపాస్తులను వేలంవేసే పద్ధతి జరుగుతున్నది. అందువల్ల అప్పుఇచ్చిన డిపార్టుమెంటు వారే తిరిగివసూలు చేసేటట్లు ఏర్పాటుచేస్తే బాగుంటుంది. అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు వారికి వచ్చినడబ్బును అందరికీ పంచిపెట్టుతున్నారు. ఒకే వ్యక్తికి 4,5 రకాల అప్పులు ఇస్తున్నారు. ఇందులో చాలా ఇబ్బందులుంటున్నాయి. కాబట్టి అగ్రికల్చర్ డిపార్టుమెంటు అయినా, రెవిన్యూ డిపార్టుమెంటయినా ఏదోఒకటి, అప్పులుఇవ్వడం, అదే తిరిగి వసూలుచేయడం బాగుంటుందని నేను సూచిస్తున్నాను.

ఇప్పుడు రైత్వారీ యిలాఖాలో ఎట్లావున్నా, Estate యిలాఖాలలో జమీందారీ రద్దుచేసినటువంటి Estates లో చాలా భూమిని unauthorised occupation చేస్తున్నారు. Communal purposes కు పెట్టిన communal Porambokes ను సాగుచేయడంలో దుర్వినియోగం చేస్తున్నారు.

మనదేశంలో వ్యవసాయానికి పశుసంపద ముఖ్యంగా వుండాలి. పశు సంపద అభివృద్ధి కావాలంటే వాటి మేతకొరకు పచ్చికబయళ్ళు ఉండాలి. ఈనాడు మనరాష్ట్రంలో అడవిలేని ప్రాంతాలు కొన్ని, అడవి వున్నటువంటి ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. అడవులులేని ప్రాంతాలలో పశువుల మేతకు పచ్చికబయళ్లను ప్రత్యేకించాలి. ఇదివరకు తెలంగాణాలోనూ, మనప్రక్కనేవున్న మైసూరు రాష్ట్రంలోనూ ఒక రెవిన్యూవిలేజికి, ఒక మేతబయలు ఉండాలనే నిర్ణయం ఉన్నది. అట్లానే స్మశానాలు, రహదారులు మున్నగువాటిని మినహాయించాలనీ, అటువంటివాటిని పట్టాకు ఇవ్వకూడదని నేను రెవిన్యూమంత్రి గారికి మనవిచేస్తున్నాను.

కాని అట్టిభూములు భూమివున్నవారే ఎక్కువగా సాగుచేస్తున్నారు. 5 ఎకరాలు ఉన్నవారు, లేదా భూమిలేనటువంటివారికి 5 ఎకరాలు యిచ్చే విధానం ఆంధ్రరాష్ట్రంలో వుండేది. కాని ఆరీతిగా యిప్పుడు జరగడంలేదు. ఎవరికిపడితే వారికి తహశీల్దార్లు పట్టాలు యిస్తున్నారు. భూమి వున్నవారికే యిస్తున్నారు. భూములున్నవారు వేరేపేరుతో భూములు కాజేస్తున్నారు. కనుక దానికి ఒక Committee ని నియమించాలి. ఒక తహశీల్దారు, అక్కడ వుండే స్థానిక M. L. A., యింకొక non-official member ఈ ముగ్గురూ కలిసి ఒక Committee ని ఏర్పాటుచేసి, ఈ landless poor కు భూములు యిచ్చే విషయంలో appealing authority గా ఆ Committee ని ఏర్పాటు చేయవలసిందని నా అభిప్రాయం. గ్రామోద్యోగుల జీతాలు పెంచాలని పెద్ద ఆందోళన ఉన్నది. ఇప్పుడు మన Revenue మంత్రిగారు చెప్పారు. గ్రామోద్యోగులు part time servants అని. మనం వాళ్ళను full time servants గానే ఏర్పాటుచేసి, grouping of villagesక్రింద పెద్దపెద్ద groupsగా చేసి, ఒక్కొక్కదానికి ఒక Village Officer ను ఏర్పరచినట్లయితే వారి జీతాలు పెంచడానికి అవకాశము ఉంటుందని మనవిచేస్తున్నాను.

తాలూకా Headquarters కొన్ని గ్రామాలకు చాలా దూరంగా ఉంటున్నవి. ముఖ్యంగా నా నియోజకవర్గంలో కుప్పం, యిప్పుడు పలమనేరు తాలూకాలో చేరింది. పలమనేరుకు పోవాలంటే 55 మైళ్ళు వెళ్ళవలసి ఉంటుంది. జమీందారీలు రద్దుచేసిన తరువాత అక్కడవున్న తాలూకా Officer లను ఆ జమీందారీ office లలోకి మార్చి, వాటిని ప్రత్యేక తాలూకాగా ఏర్పరచవలెనని, రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. ఇదివరకు శ్రీ కోటిరెడ్డి

గారు మంత్రిగా వున్నప్పుడు ఈ proposal పెట్టాము. వారుకూడా దీన్ని శిఫార్సు చేశారు. అయినా యింతవరకు ప్రత్యేకమైన తాలూకాలుగా ఏర్పరచ లేదు. అప్పుడు ఉన్న మంత్రివర్యులు survey, settlement లు పూర్తి అయిన తరువాత ప్రత్యేక తాలూకాలుగా చేస్తామని చెప్పారు. Survey, settlement పూర్తికావస్తున్నవి గనుక ప్రత్యేక తాలూకాగా ఏర్పాటు చేయగలందులకు కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఆర్, నాథముని రెడ్డి :- అధ్యక్షా! మన రెవిన్యూ మంత్రిగారు ప్రజలయొక్క కష్ట సుఖాలు తెలుసుకొని ప్రతి జిల్లాలోను కావలసిన ఏర్పాట్లు చేస్తున్నారనడంలో సందేహమేమీ లేదు. కాని నేను రెండు సలహాలు మాత్రం చెప్పదలచుకున్నాను.

ముఖ్యంగా అందరికీ తెలిసిన విషయం మన రాష్ట్రంలో పన్నుల భారం విపరీతంగా పెరిగిపోయాయని, ప్రభుత్వ కార్యక్రమాలన్నీ సక్రమంగా జరగ వలెనంటే తాలూకా ఆఫీసు అందుకు మూలమైనది. రాష్ట్రానికి కావలసిన సమాచారం ప్రభుత్వానికి కావలసిన ముఖ్యమైన విషయాలు, ఇవన్నీ తహశీలుదారునుండి రావలసియుంది. అందువలన తహశీల్దార్లు తమ బాధ్యతలను ఎప్పటికప్పుడు నిర్వర్తిస్తూ వుండవలెను. కాని ఈనాడు తహశీల్దార్ల కార్యక్రమమంతా చాలా ఆలస్యంగా జరుగుతున్నది. దీనికి కారణం తహశీల్దార్లు ఈ సమాచారం అంతా తాలూకాలో పర్యటించి తెలిసికోవలసియున్నది. కాని వారికి ఈనాడు తగిన ప్రయాణ సౌకర్యములు ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదు. వారు వేరొక గ్రామానికి వెళ్లవలసినప్పుడు బస్సులలో సీట్లులేక ఇటువంటి ప్రయాణపు యిబ్బందులచేత ఆ కార్యక్రమంనుండి ఆ రోజు విరమించుకొన వలసియున్నది. ఇందువలన వారికి కావలసిన information కూడా త్వరలో చేరుటలేదు.

ముఖ్యంగా బావులు మెదలగు నీటి విషయాలలో inspect చేయ వలసింది తహశీల్దారే. మరమ్మతు లేకుండాయున్న బావులకు వెంటనే repairs చేయించాలా, లేక అవి రిపేర్సు చేయించినా పనికి వస్తాయా? ఇవన్నీ ఆలోచించి దాని repairs కు sanction చేయవలసిందికూడా వారే. మరమ్మతులు జరిగేటప్పుడుకూడా వాటిని తనిఖీచేస్తూ, సకాలానికి కంట్రాక్టు పైకం అంతా fix చేయవలసిందికూడా వారే. తక్కావీ Loans sanction చేయాలంటే పొలాలను inspect చేసి రైతులకు Loans యిచ్చి ఆ బాకీలను సకాలంలో వసూలు చేసుకొనే బాధ్యతకూడా తహశీల్దారుమీదనే యున్నది. వేరే Department వారు యిచ్చే అప్పులు వసూలు చేయవలసింది కూడా వీరికే సంబంధించి ఉన్నది. ఇప్పుడు ఎంతోధనం బాకీలుగా రైతుల మీద ఉన్నది. ఇంకా యెంతోడబ్బు వసూలు చేయవలసియున్నది.

ఇటువంటి మన పనులకు మూలమైన తహశిల్దారు గ్రామాలకు పోవడానికి అతనికి సరియైన ప్రయాణ సౌకర్యములు లేకపోవడంవల్ల ఈ బకాయి లన్నీ వసూలు చేయడంలో ఆలస్యం జరుగుతున్నది. ఇందువల్ల ప్రభుత్వానికి రావలసిన కొన్ని లక్షల ధనం సకాలంలో రాక నిలిచిపోతున్నది. భూములు వున్నవాళ్లు చాలమంది పోరంబోకు భూములను ఆక్రమించుకొన్న వాళ్లే. వాళ్లు భూమిలేనివారికి సకాలంలో అవి యివ్వడంలేదు. ఇందువల్ల కొన్ని అవకతవకలు జరుగుతున్నవి.

ఇంకొక ముఖ్యవిషయ మేమంటే, మంత్రులు గాని, Department పెద్దలు గాని ఎవరు వచ్చినా, వారికి కావలసిన సౌకర్యాలన్నీ తహశిల్దారే చూడవలసియున్నది. ఇటువంటి అత్యధికమగు పనులన్నీ తహశిల్దారుపై బడి యుండుటచేత, దానికి తోడు ప్రభుత్వంకూడా అతనికి దోహదంగా ప్రయాణపు సౌకర్యాలు కలిగించడంలేదు. కాని వాళ్లందరికీ జీపులు supply చేయవలె నన్నచో కొన్ని లక్షల రూపాయలు అవుతుంది. అది దుస్సాధ్యం కనుక ప్రభుత్వం ఒక డివిజన్‌కు 2 జీపులు యిచ్చి, వారానికొకసారి అయినా వారు inspection చేయడానికి తగు సౌకర్యం కల్పించగలరని ఆశిస్తున్నాను. మా తాలూకాలో యిద్దరు Extension Officers ఉన్నారు. వారికి 2 జీపులున్నవి. తహశీల్‌దారుకు మాత్రం యేమీలేవు.

ఇపుడు బ్లాక్ ఎక్సటెన్షన్ ఆఫీసర్లకు జీపులున్నాయి. కాని తహశీల్ దార్లకు లేవు. తహశీల్‌దారుకు కావలసిన సౌకర్యములు ఇచ్చి ఒక అసిస్టెంటును ఇచ్చినట్లయితే వారు యీ ఎక్సటెన్షన్ ఆఫీసర్లకన్నా పనిబాగాచేస్తారని నా యొక్క నమ్మకము. ఈ విషయాన్ని మంత్రిగారు దీర్ఘంగా యోచనచేసి తప్పకుండా యీసౌకర్యలు తహశీల్‌దారుకు కలుగచేయాలని నాయుద్దేశ్యము ఫారెస్టు డిపార్టుమెంటువారికి, డిస్ట్రిక్టు పంచాయత్ ఆఫీసరుకు, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు జీపులు ఇచ్చారు. కాని ప్రభుత్వ పరిపాలనకు ఫౌండేషన్‌గా ఉన్నటువంటి తహశీల్‌దారుకు ఇటువంటి సౌకర్యాలు లేవు. వాటిని కలుగ చేయాలి.

మైనరు ఇరిగేషన్ పనులనుకూడా పి. డబ్ల్యు. డి. వారి చేతనే చేయిస్తే చాలా లాభదాయకంగా ఉంటుంది. ప్రతిసంవత్సరం చెరువులు మొదలయిన చిన్నచిన్న నీటివనరులకు మరమ్మతులు చేయవలసిఉంటుంది. రివిట్‌మెంటులు బాగుచేయించవలసి ఉంటుంది. ఈవిషయంలో టెక్నికల్ నాలెడ్జి ఉన్నటువంటి పి. డబ్ల్యు. డి. అధికారులకే యీపనులు అప్పగించవలెనని నాఉద్దేశ్యము. జమీందారీ టాంకును మరమ్మతు చేయడంలోకూడా చాలాఆలస్యము జరుగు తున్నది. ఆప్రాంతాలలోని రైతులదగ్గరనుంచి పన్నులు వసూలు చేస్తున్నారే కాని, జమీందారీ టాంక్సును రిపేరుచేయడంలేదు. చెరువులు తెగి గ్రామాలమీద

పడినప్పుడు కలెక్టరుగారితో చెప్పుకొంటే వారేమీ చేయలేమని అంటున్నారు. రేణిగుంటదగ్గర గురవరాజుపల్లె చెరువు తెగి, ప్రజలు బాధపడుతూంటేకూడా వారు ఏమీ చేయలేకపోవడం జరిగింది. అత్యవసరసమయాలలో ప్రజలకు నష్టం కలుగకుండా చూసేందుకుగాను కలెక్టర్లకు, ఆర్. డి. ఓ లకు కొంత డిస్క్రిషన్ ఇవ్వాలి. చెరువులు సాధారణంగా ఊరిచివరలో ఉంటాయి. అధిక వర్షాల వల్ల చెరువుకట్టలు తెగితే గ్రామాలు మునిగిపోయే ప్రమాదముంది. ఇటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా చూడడానికి ప్రమాదాలు జరిగితే తక్షణం చర్యలు తీసుకోవడానికి స్థానికంగా ఉండే అధికారులకు కొంత డిస్క్రిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

ఇంకొక ముఖ్యవిషయమును గురించి మనవిచేస్తాను. కొన్నికొన్ని చోట్ల కరణాలు తయారుచేస్తున్న లెక్కలవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఎసెస్‌మెంటు చేయడంవంటి విషయాలలో రైతులకు అన్యాయము జరుగుతున్నది. ఇందుకు ఉదాహరణగా ఒకవిషయం మనవిచేస్తాను. చంద్రగిరి తాలూకాలో శేషాపురం గ్రామంవద్ద దక్షిణామూర్తి కాలువ ఉన్నది. ఈ కాలువ 1946 వ సంవత్సరంలో వరదలవల్ల పూడిపోయింది. వర్షములువచ్చి జిల్లాలోని అన్ని చెరువులు కాలువలు ప్రవహిస్తున్నా యీ కాలువ పారుట లేదని కలెక్టరుగారికి వ్రాసుకున్నాము. కలెక్టరుగారు ఆ కాలువను బాగుచేయించడానికి మూడువేల రూపాయలు శాంక్షన్ చేశారు. కాని ఏవో కారణాలవల్ల పనిజరుగలేదు. పూడిక తీసివేయకపోయినా రైతులు దానిని బాగుచేసుకొని వుంటే పంటలు పండేవేనని కరణంగారు వ్రాశారు. దానిపైన రెవిన్యూ ఇన్‌స్పెక్టరుగారుకూడా ఏకీభవిస్తూ వ్రాశారు. తహశీల్‌దారుగారుకూడా దానిని అంగీకరించారు. అందువల్ల రైతులు పన్ను కట్టుకోవాలంటున్నారు. బి. యస్. ఒ. లలో అలాగే ఉన్నదంటున్నారు. రెమిషన్ ఇవ్వడానికికూడా ఇటువంటి అవకతవకలు ఎన్నో జరుగుతున్నాయి. ప్రజానీకము పడుతున్న బాధలను గమనించి, ఈవిషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. నాకీ అవకాశము ఇచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. పున్నయ్య (చీపురుపల్లి - రిజర్వుడు) : అధ్యక్షా, రెవెన్యూ మంత్రి వర్యులు ప్రతిపాదించిన రెవిన్యూ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భములో కొన్ని ముఖ్యమైన విషయాలను చెబుతాను. వాటిని సమగ్రంగా మంత్రివర్యులు ఆలోచించాలని కోరుతున్నాను. రెవిన్యూ డిపార్టుమెంటు మన పరిపాలనా యంత్రంలో చాలా ప్రాముఖ్యతకలిగియున్నది. విలేజి ఆఫీసరు దగ్గరనుంచీ కలెక్టరువరకూ కూడా మన పరిపాలనా యంత్రము వీరిపైనే ఎక్కువగా ఆధారపడిఉన్నది. విలేజి ఆఫీసర్లు తమయొక్క ఆర్థికపరిస్థితిని గురించి

ప్రభుత్వానికి తెలియచేసిఉండడం ప్రభుత్వానికి తెలిసినటువంటి విషయమే. ఈ విలేజి ఆఫీసర్సు విషయమై ప్రభుత్వము కొంత చాకచక్యత చూపి వారి సమస్యలను టాకిల్ చేసిఉంటే బాగుండేది. కాని వారి సమస్యను ఇంకా precipitate (ప్రిసిపిటేట్) చేశారు. చీఫ్ మినిస్టరుగారు గ్రామాధికారులకు గల హెరిడిటరీ రైట్సు విషయమై తెలియచేశారు. తమ తమ వ్యక్తిగత అభిప్రాయములనుబట్టి యీ విధముగా ఒక సమస్యపై మరికొన్ని సమస్యలను ఉత్పన్నంచేయడం శోచనీయము. వారియొక్క అభిప్రాయములను దృష్టిలో పెట్టుకొని వారితో మాట్లాడిఉంటే యీ రోజున ఇంకా ఆందోళన ఉండుటకు అవకాశము ఉండెడిది కాదేమోనని నా అభిప్రాయము. గ్రామోద్యోగుల సమస్యలనుగురించి పరిశీలించుటకై ఒక కమిటీని వేయటానికి మంత్రివర్యులు పూనుకొనియున్నారు. ఈ కమిటీచేసే నిర్ణయాలను కూడా ప్రభుత్వం ఎంత వరకు పాటిస్తుందో చూడాలి. ఇదివరకు అనేకమైన కమిటీలు వేయబడినాయి. ఆ కమిటీలయొక్క సూచనలను ఎంతవరకు అమలుచేశారో మనకు తెలుసును. కాబట్టి యీ కమిటీయొక్క అభిప్రాయములను ఎంతవరకు ప్రభుత్వంవారుఅమలు చేస్తారో ముందుముందు చూడవలసియున్నది. ఎప్పుడు కమిటీ వేసినా ఆ కమిటీ యొక్క సూచనలు ప్రభుత్వానికి హెడ్‌డేక్‌గా తయారవుతున్నాయని మనవి చేస్తున్నాను. ఈ విధంగా కొత్తసమస్యలను ఉత్పన్నం చేసేదానికంటే ఉన్నటువంటి సమస్యను యథాతథంగా ఆలోచించి వారికి కావలసినటువంటి సౌకర్యములను కలుగచేయాలి. ఇదివరకు మన యన్. జి. ఓస్ విషయంలో 5, 6 రూపాయల డియర్ నెస్ ఎలవెన్సును ఇచ్చారు. ఈసౌకర్యాన్ని గ్రామాధికారులకు కూడా కలుగచేసిఉంటే ఇప్పుడు ఇట్టి పరిస్థితిలేకుండా ఉండేదని నా అభిప్రాయము. ఏమైనప్పటికిన్నీ మంత్రివర్యులు వాటన్నిటిని గురించి సమగ్రంగా ఆలోచించవలెనని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : ముందు ఆందోళన మానాలి కదా !

శ్రీ కె. పున్నయ్య : ఇది ఏదో రాజకీయ ఆందోళనవంటిది కాదు. వారి ఆర్థిక స్థితినిగురించి ప్రభుత్వానికి గ్రామోద్యోగులు ఎన్నో పర్యాయములు తెలియచేసుకొన్నారు.

శ్రీ కె. వెంకటరావు : ఇండియా అంతటిలో కూడా హెచ్చుజీతాలు కావాలని అడుగుతున్నారు. 'మాకు హెచ్చుజీతాలు ఇయ్యకపోతే, జమాబందీకి వెళ్ళము' అని అంటే ఏ ప్రభుత్వము సహించదు. దానిని కాఠిన్యంతో ఎదుర్కొనకపోతే యీ రాజ్యాంగమే పడిపోతుంది.

శ్రీ కె. పున్నయ్య : ఆ విషయంలో మంత్రివర్యుల అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. ఇతే మొదట దానికి కారణభూతులెవరు ? గ్రామో

ద్యోగులు వారి కష్టసుఖాలను గురించి తెలియచేసుకొన్నప్పుడు సమగ్రంగా దానిని విచారణ చేసిఉంటే అనవసరమైన విషయాలతో వారిని రెచ్చకొట్ట కుండా ఉంటే...

శ్రీ కె. వెంకటరావు : ఎవరూ రెచ్చకొట్టలేదు. జూన్ 20 వ తారీఖున నాదగ్గరకు 80 మంది వచ్చి నాగదిలో నాతోవచ్చిన ఎగ్రిమెంటును బ్రేక్ చేసి బయటకువెళ్ళి మేము జమాబందీకి రాము, రాజీనామాలిస్తాము అని తీర్మాన ములు పెట్టి ప్రభుత్వాన్ని తీవ్రమైన చర్యలకు పురికొల్పినది గ్రామోద్యోగ సంఘముకాని, నేను కాదు.

శ్రీ కె. పున్నయ్య : ఏమైనా మంత్రివర్యులు చాలా ఆగ్రహావేశపూరి తులై ఉన్నారు. అయినా వారు యీ సమస్యను సానుభూతితో టాకిల్ చేసి ఉంటే బాగుండేది.

శ్రీ కె. వెంకటరావు : నాకు సలహా చెప్పేకంటే యీ పెద్దమనుష్యులు గ్రామోద్యోగులకు సలహాయిస్తే బాగుంటుంది. బహుశా వారి సంగతులన్నీ గ్రామోద్యోగులు మా పున్నయ్యగారివద్దకు వచ్చి చెప్పిఉండవచ్చు. దేశం యొక్క పరిపాలన శాంతంగా నడిచేటటువంటి మార్గాన్ని వారికి ఉద్బోధిస్తే నేను చాలా కృతజ్ఞుడను అవుతాను. తరువాత సమస్యను 15 నిముషాలలో టాకిల్ చేస్తాను.

శ్రీ కె. పున్నయ్య : నాయొక్క వ్యక్తిగత వ్యవహారాలు మంత్రిగారికి తెలియలేదేమో. మంత్రిగారు ఈ రోజున చెప్పినటువంటి అభిప్రాయము మేము మొదటినుంచీ చెప్పుతూనే ఉన్నాము. ఇప్పుడు ప్రత్యేకంగా ఇది మంత్రిగారి దృష్టికి తీసుకు రావలసియున్నదని చెప్పుతున్నాము. మేము రెచ్చగొట్టే పరిస్థితులను కల్గించే వాళ్ళముకాము. 'నేనుకాను' అని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

రెండవది, land tenure విషయము ఒక క్రమబద్ధమైన పద్ధతులలో పరి ష్కారము చేసేందుకు పూనుకొన్నందుకు చాలా సంతోషము. జమీందారీలను మనము abolish చేశాము. ఇనాముల విషయంలోకూడా మన రెవిన్యూమంత్రి వర్యులు ఎక్కువ శ్రద్ధతీసుకొంటున్నందుకు మేమంతా హర్షిస్తున్నాము. అయితే ఈనాందార్ల రైతులమధ్య litigation మాత్రము ఎక్కువగా ఉంటు న్నది. ఈ సందర్భాలుకూడా వారు బాగా గమనించి litigation కు అవకాశము లేకుండా రైతులయొక్క హక్కు భుక్తములను సంరక్షించే పద్ధతిని ఒకదానిని ఆలోచించాలని కోరుతున్నాము. ఇక Land Reforms కూడ తొందరగా వచ్చు నని అనుకొన్నాము. ఈ విషయంలో ఆలస్యం చేయబడుచున్నదని దేశం మొత్తం అభిప్రాయపడుచున్నది. సాధ్యమైనంత త్వరలోనే ఈ Land Reforms

విషయమై ఆలోచిస్తామని శ్రీ కళా వెంకటరావుగారు చెప్పినారు. కాబట్టి వాటి విషయమై తొందరగా ఆలోచించాలని కోరుతున్నాను. ఇదివరకే, Hyderabad Tenants and Agricultural Land Act of 1950 లో ఈవిషయం ఎక్కువగా ప్రస్తావించబడిఉన్నది. ఇటీవల మనంచేసిన Tenancy Act ఉత్తేజకరంగా లేదు. ప్రభుత్వము ప్రకటించిన bulletin లో "there is no such radical Land Reforms Legislation in Andhra" అని చెప్పబడింది. తరువాత protected tenancy విషయమై తెలియజేస్తూ evictions అమితంగా జరుగుతూ ఉండినపుడు ప్రభుత్వము certificates issue చేస్తూ six lakhs of protection tenants ను కాపాడేందుకు ప్రభుత్వము చేసిన కృషి దాంట్లో తెలియచేసి ఉన్నారు. అందుచేత, radical గా ఉండేటటువంటి ధోరణిలో మన Tenancy Act మారాలి. అటువంటి amendments తెస్తే బాగా ఉంటుంది. ఈ విషయమై కూడా మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత మన Tenancy Act లో absentee landlordism ను abolish చేసే ధోరణిలేదు. Lease విషయంలో కొంత regulate చేశారు గాని, absentee landlordism abolish చేస్తూ రైతులకు అంటే, కౌలుదార్లుగా ఉన్నటువంటి రైతులకు భూమిహక్కు స్థిరపరచేందుకు దాంట్లో ఏమీచెప్పలేదు. కాబట్టి ఈ Hyderabad Tenancy Act ను అనుసరించి, అటువంటి amendment ను తీసుకువస్తే బాగుంటుందని, ఈ విషయమై కూడ మంత్రివర్యులు ఆలోచించాలని కోరుతున్నాను. ఇక ప్రభుత్వానికి, tiller of the soil కు, ఈ ఇద్దరికి మధ్య దళారులు ఉండకూడదు అనే సిద్ధాంతముతో మనం Land Reforms తీసుకురావాలి. అంతేగాని కొన్ని వందల ఎకరాలు కలిగినటువంటివాళ్లకు కూడా మేలుచేసేటటువంటి విధానం ఉండకూడదు. అందుచేత గరిష్ఠప్రమాణం, నిర్ణయముచేయుటకు five acres of wet land or ten acres of dry land అనేటటువంటిది basic unit తీసుకొని, దానికి five times ఏర్పాటు చేసుకొంటే బాగుంటుందని నా అభిప్రాయము. అట్లాగే 1, 2 ఎకరాలు కలిగినటువంటి రైతులందరినీ consolidate చేయవలెను. ఒక ప్రక్కన ceilings పెట్టాలి, రెండవ ప్రక్కన consolidation గురించి కూడా కృషిచేయాలి. ఈవిధంగా ఉన్నప్పుడు, మన వ్యవసాయ ఆర్థిక పరిస్థితి దేశము యొక్క అవసరాలకు కొంతవరకు తట్టుకొనేటట్లుగా ఉంటుందని నా అభిప్రాయము.

ఇక, Minor Irrigation గురించి రెండు విషయాలు చెప్పవలసి యున్నది. ప్రభుత్వానికి ధనాభావం అనేటటువంటిది ఒక పెద్దచిక్కుసమస్యగా ఉన్నది. ఆంధ్రప్రాంతములో ఎస్టేట్ల abolishion కు పూర్వము Minor Irrigation Works జమీందార్లు విడిచిపెట్టారు. వాటి మరమ్మతుల విషయంలోకూడా ఎక్కువ శ్రద్ధ తీసుకొని వాటికి ఎక్కువగా డబ్బు ఖర్చుచేసేందుకు ప్రయత్నించ

వలెననికోరుతున్నాను. ఎందుచేతనంటే. చీపురుపల్లిలో Estate Deputy Tahsildar క్రింద sanctioned estimate 60 వేల వరకు ఉంటే. ఈ సంవత్సరం పదివేలు మాత్రమే District Collector గారు sanction చేశారు. ఒక్క చీపురుపల్లి తాలూకా మాత్రమే కాదు, జిల్లా మొత్తంపైన ఉన్నటువంటి areas లో కూడా 60 వేలు, 70 వేలు వరకు sanctioned estimates ఉంటే, 5 లో, 10 వేలో మాత్రమే sanction చేస్తూఉండడం బట్టి, రెండు మూడు Minor Irrigation Works కంటే ఎక్కువగా పనులుజరుగుటకు వీలులేకుండాఉన్నది. ఈ సంవత్సరం మూడు లక్షలు మాత్రమే శ్రీకాకుళం జిల్లాకు ఇచ్చారు. కాబట్టి మరో 2, 3 లక్షలు రూపాయలు ఎక్కువ sanction చేస్తే, ఫలితాలు సంతృప్తికరంగా ఉండడమే గాక, ప్రజలకు కూడ సంతృప్తికలుగుతుంది. కాబట్టి అటువంటి ధోరణిలో పనులుచేయించవలెనని కోరుతున్నాను.

తరువాత శిస్తు విధానం విషయంలో కూడా కొన్ని మార్పులు చేయవలసియున్నది. ఇప్పుడు రైతులకు శిస్తుభారము ఎక్కువ అయిపోయింది. నేను ఈ సందర్భంలో ఒక విషయము చెప్పదలచుకొన్నాను. అరు ఎకరాలు ఉన్నటువంటి ఈనాంరైతు అదివరకు 48 రూపాయలు చెల్లిస్తూఉంటే, ఇప్పుడు 118 రూపాయల వరకు చెల్లించవలసియున్నది Inam assessment క్రింద. అట్లాగే జిరాయితీ area లో అదివరకు 49 రూపాయలు చెల్లిస్తూఉంటే, ఈరోజున 78 రూపాయల వరకు చెల్లిస్తున్నాడు. ఈవిధంగా రెండు రెట్లువరకు ఈ శిస్తు పెరుగుతూ ఉండడం బట్టి రైతులు శిస్తు ఇచ్చుకోలేనటువంటి పరిస్థితులలో ఉన్నారు. అందుచేత ఈ విషయములో కూడ కొంత ఆలోచనచేసి, 5 ఎకరాలు లోపుగా ఉండేవాళ్లకు శిస్తు మినహాయింపుచేసి, మిగిలినటువంటి వాళ్లకు fertility of the soil ను బట్టి లేక దాని ఆదాయాన్ని బట్టి శిస్తు విధించే విధానము ప్రయత్నం చేస్తే రైతులయొక్క విశ్వాసం అమితంగా చూరగొనేందుకు అవకాశం ఉంటుంది.

* శ్రీ యమ్. సత్యనారాయణ రాజా : అధ్యక్షా! రెవిన్యూ మంత్రిగారు జమీందారీలతాలూకు compensation కు సంబంధించిన Demand ను ప్రతిపాదిస్తూ ఇచ్చినటువంటి ఉపన్యాసము చాలా సమగ్రంగా ఉన్నది. వారు 5 subjects ను తీసుకొన్నా సమగ్రంగా study చేసి సభ్యుల ముందు పెట్టడం అలవాటు. అందుకు వారికి నా కృతజ్ఞత తెల్పుచున్నాను. వారి ఉపన్యాసము ఎంత సవిస్తరంగా వినసొంపుగా ఉన్నదో ఆచరణలోకూడా ఆ విధంగానే చేస్తారని ఆశిస్తున్నాము. ముఖ్యంగా Land Reforms వారి ఇవ్వడంలో చాలా ప్రత్యేకత ఉన్నది. మొట్టమొదట Estates Abolition కూడా వారు 1949 లో చేశారు. కాని ఆచరణలో కొన్ని కొన్ని విషయాలలో అది సమగ్రంగా, clear గా లేకపోవడంవల్ల భూమికలవాళ్లు, భూమిదున్న

కొనేవాడు ఉభయులు కోర్టుకు వెళ్లి ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టుకొని చివరకు దివాల్లా తీసే పరిస్థితి ఏర్పడుతున్నది. వారు ఏ బిల్లు పెట్టినా ఉభయులను మెప్పించే సంకల్పములో ఒక reform తీసుకురాబోతున్నారు. అది ఎప్పటికీ జరుగదు. దానిమూలాన తగవులు పెరిగిపోవడం, కోర్టులలోకూడా పరిష్కారం కాకపోవడం, అందుచేత ఉభయులకు నష్టం కలగడం సంభవిస్తుంది. కోర్టులకు వెళ్ళినా, అక్కడ కూడా పరిష్కారంకాక తగవులపాలైపోయి ఇరువురకు నష్టం సంభవిస్తుంది. దీనిని గురించి ఆందోళన చేయగా చేయగా 1956 లో దీనిని Amend చేశారు. ఇది ఇంత ఆలస్యమైనందున ఆ నష్టము ప్రజలకు కలగడం సంభవించింది. ఇంకా Land Reforms కావాలని ఆందోళన చేస్తున్నప్పటికీ ఇంత జాప్యం చేయడంవల్ల ఇంకా నష్టం వస్తుంది. ఏదైనా చేయదలచుకున్నప్పుడు అది కొంచెం తొందరగా చేస్తేనే ప్రజలకు ఉపకారంగా ఉంటుంది. కాని ఈ విధంగా లాలూచీగా జాప్యం చేసినందువలన ఏ విధముగాను ఎవరికీ లాభము ఉండదు. తరువాత ఈ Estates Abolition కు ఒక Select Committee పెట్టారు. ఆ Select Committee శ్రీకాకుళం, విజయనగరం, బెజవాడ, చిత్తూరు, కర్నూలులోను అయిదు చోట్ల అయిదు మార్లు meet అయింది. దానికి రమారమి 50 వేల రూపాయలు ఖర్చు అయివుంటుందని నా అంచనా. మొత్తంమీద ఆ Select Committee, report కూడా ఎందుకూ పనికిరాకుండా అయిపోయింది. ఈజాప్యంవల్ల, ప్రభుత్వానికికూడా అధిక ఖర్చు అయిపోవడము, ప్రతిఫలము లేక పోవడముజరిగింది. మొత్తానికి ఈ ఆలస్యంవల్ల అటు ప్రభుత్వానికి, ఇటుప్రజలకు నష్టదాయకమే అని చెప్పవలసి యున్నది. అందుచేత చేయవలసిందేదో శీఘ్రముగా చేసినట్లయితే చాలా బాగుంటుందని నావిజ్ఞప్తి. తరువాత land reforms తీసుకువచ్చే సందర్భంలో ప్రతి village కున్నూ, Community Area లో కొంత మట్టుకు పశుగ్రాసం కొరకు విడిచిపెట్టవలెనని రెవిన్యూమంత్రిగారిని ముఖ్యంగా కోరుతున్నాను. ఏగ్రామం చూచినా, ఆక్రమణ హెచ్చుఅయిపోయి ఆఖరుకు గోసంరక్షణ గురించికూడా ప్రత్యేకంగా చాలాగ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి nearest cent వరకుకూడా సాగుకు తీసుకురావడంవల్ల వ్యవసాయానికి పనికివచ్చేటటువంటి పశువులు నిలబడడానికికూడా జాగాలేక చాలా ఇబ్బందిగా ఉన్నది. అందుచేత, land reforms తీసుకువచ్చేటప్పుడు, ప్రతిగ్రామానికి, దాని ఆయకట్టునుబట్టి, ప్రత్యేకంగా ఇంత percentage of land పశువుల గ్రాసముకొరకు ఉండాలి, అని ఒక condition పెట్టి దానిని స్థిరపరచాలని నేను రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. తరువాత ఈ Administration గురించి చెప్పవలసివస్తే, 1948 లో ఎస్టేటు abolition అయింది. ఈ ఎస్టేటు abolition లో estate management పేరు, గవర్న

మెంటు management వేరు, Estates Collector, తాశీల్దారు, అని అదొక staff, District Administration లో District Collector, రెవిన్యూ తాశీల్దారు, డిప్యూటీ తాశీల్దారు, ఇదంతా వేరు. ఈ dual control వల్ల, ముఖ్యంమీద రైతులకు చాలా ఇబ్బందిగా ఉన్నది. Loans ఇచ్చే సందర్భములో, మీది ఎస్టేట్ గ్రామం, మీది survey కాలేదు, అని ఒక objection పెట్టి, Estate Department వద్దకు పొమ్మంటారు. ఎస్టేటువారితో సంప్రదించినట్లయితే, "అది ముందు రెవిన్యూవారిని అడుగవలసి యుంటుంది, వారు recommend చేయాలి" అని వారు చెపుతారు. ఈవిధంగా ఒకరు recommend చేయడము, మరొకరు sanction చేయడము ఉండడం వల్ల, వీరిద్దరి మధ్య రైతులకు ప్రభుత్వము చేసిన సహాయం అందుబాటులో లేకుండా పోతున్నది. కనుక ఈ Land Revenue Collection, Administration ఇదంతాకూడా District Collector చేస్తున్నప్పుడు ఈ రెండు ఎందుకు merge చేయకూడదో నాకు అర్థంకావడంలేదు. ఈ రెండు merge చేసినందువల్ల, ప్రభుత్వానికి Administration expenses కూడా తగ్గడం జరుగుతుంది. రైతాంగానికికూడా రెండు డిపార్టుమెంట్సులో ఉన్న ఆఫీసర్లను చూడనవసరం లేకుండా ఏదో ఒక యజమానికే చెప్పుకొని, ఒక యజమానివల్లనే సదుపాయం పొందడానికి అవకాశము కలుగుతుంది. అందుచేత ఇవి రెండు merge చేసి ఈ Administration ఒక line లోకి తీసుకొనివచ్చినట్లయితే లాభకరంగా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను.

తరువాత Village Officers యొక్క salaries గురించి రెండు points చెప్పుతున్నాను. ఈ విషయంగురించి చాలావరకు సభ్యులు చెప్పారు. 'ఈ Village Officers ఉద్యోగాలు, పూర్వంనుంచి వంశపారంపర్యంగా వస్తున్నవిగదా, ఎప్పుడు లేనిది ఇప్పుడు ఎందుకు ప్రత్యేకంగా ఆందోళన చేస్తున్నారు' అని అంటున్నారు. కాని పూర్వం ప్రజలలోఉన్న అభిప్రాయాలకున్ను, ఇప్పటి ప్రజలలోఉన్న అభిప్రాయాలకున్ను చాలా భేదము ఉన్నది. ఇప్పుడు ప్రజల అభిప్రాయాలు మారిపోయి. పూర్వం Village Officer అంటే అతడు ఆ గ్రామానికి సర్వాధికారిగా ఉండేవాడు. అతనికి పంటలు లేకపోయినా, ఏమీ లేకపోయినా, గ్రామస్తులే సహాయంచేసి అతనికి వ్యవసాయంచేసి ఇస్తూఉండేవారు. /కాని అటువంటి సాంప్రదాయము ఇప్పుడు లేదే. ఎవరికివారే యమునా తీరే అన్నట్లు ప్రతివాడు యజమానే అనుకొంటాడు. Village Officer అంటే నిర్లక్ష్యభావము చూపుతున్నారు. వీరికి గ్రామస్తులు సహాయంచేసే సాంప్రదాయము మారిపోయింది. వీరికి బాధ్యత ఎక్కువ అయిపోయింది, ఖర్చులు ఎక్కువ అయిపోయినాయి, work ఎక్కువ అయిపోయింది. ఇటువంటి పరిస్థితులలో పూర్వంనుంచి ఉంటున్న వంశపారంపర్యపు హక్కులు ఏమైతే

ఉన్నాయో ఆ హక్కులను వదులుకొండి' మేము increments ఇస్తామని అనడం ప్రభుత్వం చెప్పవలసిన జవాబు కాదు. పూర్వము ఉన్న సాంప్రదాయాలు ఇప్పుడు ఏ విధంగా మారినాయో, ఆ లక్ష్యాలు ఇప్పుడు ఏవిధంగా సాగడంలేదో, వారి duties ఏ విధంగా హెచ్చినాయో, వారి ఖర్చు ఏ విధంగా పెరిగిపోయిందో, ఇవన్నీకూడా ఆలోచించవలసిన అవసరమున్నది. అంతేగాని, 'పూర్వము ఏ విధంగా చేస్తూఉన్నారు, ఇప్పుడు ఆవిధంగా ఎందుకు చేయకూడదు, మీహక్కులు వదులుకుంటే increments ఇస్తాము' అని చెప్పవలసిన విషయము కాదు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి వారికి సహాయం చేయవలసియున్నది. కాని ఈ వేళ కేవలం ఆందోళనవల్లను, రెచ్చగొట్టడంవల్లను మేము సాధించుకొంటామని వారుకూడా అనుకోవడంకూడ పొరబాటు.

శ్రీ టి. రామచంద్రారెడ్డి (పుట్లూరు) : అధ్యక్ష మహాశయా, గౌ. కళా వెంకటరావుగారు ప్రవేశపెట్టిన యీ పద్దులను నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. కాని కొన్ని సూచనలను మాత్రము వారిదృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. ప్రతి సంవత్సరము మన బడ్జెటులో లోటు ఉంటూనే ఉన్నది. ఈ లోటును భర్తీచేయడానికి ఏమైనా టాక్సెస్ వేయాలనుకొంటే రైతులమీదనే ప్రభుత్వంవారి దృష్టి ఉంటున్నదని మనవిచేస్తున్నాను. గత రెండు సంవత్సరములలో రైతులపైన దాదాపు రెండుకోట్ల 80 లక్షల రూపాయల వరకూ అదనంగా పన్నులు విధించారనే విషయం మనము జ్ఞాపకం తెచ్చుకోవాలి. ఈ విధంగా రైతులపైన అదనపు పన్నులు విధిస్తూఉంటే రైతు ఎంత ఆవేదన పడతాడో గమనించారా అని అడుగుతున్నాను. రీ సెటిల్ మెంటు అనేది ఇదివరకు ఎప్పుడో దాదాపు 80 సంవత్సరముల క్రిందట జరిగింది. ఈనాడు ఉన్న శిస్తులలో ఎంతో వ్యత్యాసము ఉన్నది. కొన్ని ప్రాంతములలో ఒక మాదిరిగాను, మరికొన్ని ప్రాంతములలో ఇంకొక మాదిరిగాను ఉన్నది. మా రాయలసీమలో అక్కడక్కడ ఊట కాలువలు ఉన్నాయి. అటువంటి ప్రదేశములలో రైతులయొక్క పరిస్థితి చాలా హీనముగా ఉన్నది. రైతులు ఊటకాలువలక్రింద సాగుచేసుకోటానికి ఉదయము 4 గం. లు మొదలుకొని 9 గం. ల వరకు కష్టపడి చెమటోడ్చి పనిచేసుకోవాలి. అంత చేస్తేనేకాని నీరు పారుదలకాదు. అట్టి పరిస్థితులలో కూడ వాళ్ళు సాగుచేసుకుంటున్న భూములకు ఎకరానికి 8,9 రూపాయలవరకూ శిస్తు కట్టవలసిఉన్నది. ముఖ్యముగా ఊటకాలువలక్రింద ఇస్తున్నంత హెచ్చుశిస్తు డెల్టా ప్రాంతములలో కూడా ఇస్తున్నట్లు కనపడదు. డెల్టా ప్రాంతములలో నీటిని కాలువలద్వారా రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తుంది. కాని రాయలసీమలోని ఊటకాలువలలో నీరు లభ్యంకావటానికి రైతులు ఎప్పటికప్పుడు ఇనుప త్రవ్వివేయవలసి ఉంటుంది.

శ్రీ కె. వెంకటరావు : రామచంద్రారెడ్డిగారి ఊరులో ఊటకాలువల క్రింద శిస్తు ఎలావుంది ?

శ్రీ టి. రామచంద్రారెడ్డి : 8 రూపాయలవరకూ ఉంది. మా ఇల్లూరులో కూడా ఆవిధంగానే ఉంటుంది. బహుశా మంత్రిగారు మీరు పండే రెండవ కారు పంటకు శిస్తు మాఫీచేయడం గురించి ఆలోచిస్తున్నారనుకుంటాను. మొదటికారు పంటకే మేము ఇంత హెచ్చుశిస్తు చెల్లించవలసి వస్తుంది. ఈ శిస్తు రేటును తగ్గించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే మెట్టభూములపై ప్రభుత్వం విధిస్తున్నపన్ను విషయమునుగురించి తెలియచేస్తాను. రాయలసీమలోని మెట్టభూములకు ఎకరానికి 1, 2, 3 రూపాయలవరకూ పన్ను చెల్లించవలసివస్తున్నది. యీ డ్రైలాండ్సుపైన ప్రభుత్వం పన్ను ఎందుకు విధించాలని అడుగుతున్నాను. యీ డ్రైలాండ్సును రైతులు కష్టపడి వర్షాధారముతో సాగుచేస్తున్నారు. సకాలములో వర్షాలు కురిస్తే పంటలు పండుతాయి. లేకపోతే రైతు పూర్తిగా నష్టపోతాడు. నాలుగేండ్లకు ఒకమారైనా సరైనపంట చేతికి రావటం కష్టం. ఈ భూముల సాగుకు ప్రభుత్వం ఎంతమాత్రం పెట్టుబడి పెట్టడంలేదు. అటువంటి పరిస్థితులలో డ్రై లాండ్సుమీద పన్నులు ఎందుకు విధిస్తున్నారో వాకు అర్థం కావడంలేదు. ఆదాయాన్నిబట్టి పన్ను విధించడం మంచిదేకాని ఇప్పుడున్న పద్ధతివల్ల రైతుకు నష్టం కలుగుతుంది. ఈ వాటి లాండు రెవెన్యూ పద్ధతిని తీసివేసి ఆదాయాన్నిబట్టి పన్ను వేయడం సమంజసంగా ఉంటుందని తెలియచేస్తున్నాను. కావాలంటే సేల్సుటాక్సు పెంచండి, ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు పెంచండి, ఎగ్రికల్చరల్ ప్రాపర్‌టీ టాక్సు విధించండి. కాని ఇపుడున్న ల్యాండుటాక్సును తీసివేయండని కోరుతున్నాను.

గ్రామాలలో వరిపైర్లకు తెగుళ్ళు వస్తున్నవి. అక్కడ రైతులు ధరఖాస్తులు పెట్టుకొంటే ప్రభుత్వమువారు విచారించారు. రెండు అణాల వంతున పంటవండిందని వారు రికార్డులో వ్రాసుకొన్నారు. వారు 1956 నవంబరులో దరఖాస్తులు పెట్టుకొంటే ప్రభుత్వం నవంబరులోనే విచారణ చేసింది - కాని ప్రభుత్వం ఇంతవరకు వారికి రెమిషన్ ఇవ్వటానికి ప్రయత్నించలేదు అని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారు ఒక కమిటీ వేశారు. జిల్లా ఎగ్రికల్చరల్ ఆఫీసరు, R.D.O. లతో ఆ కమిటీ వేశారు. హైదరాబాదునుంచి స్పెషలిస్టు ఒకరు అక్కడకు వెళ్ళారు. వీరందరూకూడ 2 అణాల పంట పండినదని రిపోర్టు వ్రాశారు. ఆ రిపోర్టు చూసైనా ప్రభుత్వం ఇంతవరకు రెమిషన్ ఇవ్వలేదంటే, ఇంతకంటే అన్యాయము ఏమి ఉన్నది ? ప్రభుత్వం ఇంతవరకు శిస్తు రెమిషన్ ఇవ్వటానికి చర్య తీసుకోలేదంటే చాలా శోచనీయంగా ఉన్నది. ఇవాళ ఆవిషయాన్ని తిరిగి శ్రీ కళా వెంకటరావుగారి దృష్టికితీసుకువస్తున్నాను.

వారు తప్పకుండా యీ విషయంగురించి ఆలోచిస్తారనే విశ్వాసం నాకు ఉన్నది. గత 4, 5 రోజులనుండి కొంతమంది గౌరవసభ్యులు యీ కమర్షియల్ క్రాప్స్ మీద ఇంకా ఎక్కువ పన్ను వేయాలని సూచించారు. కాని నేను ఒక చిన్న విన్నపము చేస్తున్నాను. కమర్షియల్ క్రాప్స్‌మీద పన్ను వేయవచ్చును. కాని కమర్షియల్ క్రాప్స్‌కు ఒక నిర్ణీతమైన ధర నిర్ణయించి, కొంత హామీ ఇచ్చిన తర్వాత పన్ను వేస్తే వేయవచ్చును. లేక ఏ విధమైన హామీ ఇవ్వకుండా, పన్ను వేస్తే రైతులలో అలజడి కలుగుతుందనే విషయం మరువకూడదు. ఈ కమర్షియల్ క్రాప్స్ విదేశ వ్యాపారముమీద ఆధారపడి యున్నవి. పసుపుకు రేటు ఉన్నది - శనగకాయకు రేటు కొంత ఉండవచ్చును. ఆ రేటుకు గ్యారంటీ ఇస్తారా? ఆ రేటుకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చి ఒకటి రెండు రూపాయలు ఎక్కువ పన్ను వేయవచ్చు. ఆ విధంగా గ్యారంటీ ఇవ్వకుండా పన్నులు పెంచితే రైతులలో అలజడి ఏర్పడి, వారు ప్రభుత్వానికి ఇబ్బంది కలుగజేస్తారనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రతి చిన్న విషయానికి రైతులపైన పన్ను వేయటం మాత్రం సమంజసంగా ఉండదని వారిదృష్టికి తీసుకువస్తున్నాను. అధికాహారోత్పత్తి యీ రైతుమీదనే ఆధారపడి ఉన్నది. కనుక వారి విషయమై కొంతవరకు ఉదారంగా ఉండాలని కోరుతున్నాను.

శ్రీ కె. అప్పారావు : అధ్యక్షా, రెవిన్యూ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను నేను బలపరుస్తూ కొన్నిసూచనలు చేస్తున్నాను. కొల్లేటిప్రాంతంలో వరి సాగు చేయకపోయినా కూడా శిస్తు పుచ్చుకొంటున్నారు. మొదటి పైరు పోయినపుడు శిస్తు రెమిషన్ వస్తుంది. కాని రెమిషన్ వస్తున్నటువంటి భూములలో రెండవసారి రైతులు సాగుచేయలేని పరిస్థితులు ఉన్నవి. ఈ పరిస్థితులు ఉండి, వారు సాగుచేయలేనప్పుడు "మొదటి పైరుకు రెమిషన్ ఇచ్చాం కాబట్టి రెండవ పైరుకు శిస్తు పుచ్చుకొంటాము" అని గవర్నమెంటువారు ఏదో G.O. కోట్ చేస్తూ, శిస్తు వసూలుచేస్తున్నారు. రెండవ క్రాప్‌కు నీరు సప్లయిచేస్తున్నామంటారు. నిజమే. అందులో కైకలూర్ తాలూకాలో నీరు జాస్తీగా సప్లయి చేస్తూండటము, రెండవ క్రాప్ సాగుఅవటము జరుగుతుంది. కాని రెండవ క్రాప్‌కు నీరు ఇస్తున్నట్లు ప్రభుత్వం సకాలంలో ప్రకటించడములేదు. రెండు మూడు దినాల ముందుగా "మేము నీరు సప్లయిచేస్తున్నాం" అని ప్రభుత్వం ప్రకటిస్తుంది- అంతవరకు నీరు వస్తుందా, రాదా అనేది రైతులకు అనుమానాస్పదంగా ఉంటున్నది. అందులో సన్నకారు రైతులకు రెండవపంట సాగుచేయాలంటే ఎక్కువ కష్టపడవలసివస్తోంది- తాను చాలా కష్టపడి, ఇతర జిల్లాలనుంచి విత్తనాలు తెచ్చుకొని సాగుచేయటం చాలా ఆలస్యం అవుతోంది— ఆ విధంగా రైతాంగానికి విత్తనాలు వగైరా సిద్ధంగా లేకపోవటంచేత, కొన్ని ప్రాంతాలలో 2 వ క్రాప్‌కు నీరు ఇచ్చినప్పటికీ, వారు సాగుచేయకపోవటంజరుగుతుంది.

first crop పోయింది- శిస్తు రెమిషన్ ఇచ్చారు - రైతులు చాలా నష్టపోయారు. వారు ఆ నష్టాన్ని భర్తీచేసుకోలేదు సరిగదా, రెండవపంట ఊపవలేదు సరిగదా, దానిమీద ఆదాయం కూడా రానటువంటి పరిస్థితులలో, వారిమీద ఇంకా పన్ను వేయుటము, దానిని వసూలుచేయటం చాలా అన్యాయమని నేను ఇది వరకే రెవిన్యూ బోర్డువారికి వ్రాసియున్నాను. రెగ్యులర్ ఆయకట్టు లోక లైజేషన్ అయినటువంటి పశ్చిమ గోదావరి డెల్టాకోసం పుట్టినటువంటి G.O. ను లోకలైజేషన్ కానటువంటి మా ప్రాంతాలలో అమలుజేయటం అన్యాయము. గత సంవత్సరం రెవిన్యూమంత్రిగారు, రెవిన్యూ బోర్డుమెంబరు కైకలూర్‌లో కాంప్ చేసినపుడు, నేను స్వయంగా కూడ చెప్పిఉన్నాను. కాని పదోసాకుచెప్పి, తిరిగి అదేవిధంగా పన్నువసూలు చేయటం జరుగుతూంది. అది చాలా అన్యాయమైన విషయం. రైతులు ఆందోళనచెంది, దానిని గురించి మంత్రిదృష్టికి తీసుకురావలసిందిగా అనేకమంది నన్ను కోరుతున్నారు. ప్రభుత్వము చెప్పవచ్చును; "తుంగభద్రనుంచి నీరు డబ్బు పెట్టికొన్నాం, నీరుసప్లయి చేస్తున్నప్పుడు, సాగుచేయకపోవటం రైతులదే తప్పు" అని. నీరు ఏ ప్రాంతానికి ఇచ్చారో, ఏ ప్రాంతానికి ఇవ్వలేదో, నీరుఇచ్చిన ప్రాంతంలో సరిగా సాగవుతోందో లేదో, చూడకుండా, లోకలైజేషన్ చేయకుండా యీవిధంగా విధించటం అన్యాయమని మీదృష్టికి తీసుకువస్తున్నాను. తుంగభద్రనీరు గ్యారంటీగా వస్తుందంటే, కృష్ణాబ్యారేజిస్కీము పూర్తిఅయ్యేలోపలే, యీ లోకలైజేషన్ చేయించి తర్వాత పన్ను వసూలుచేయండి.

అనేక ఇబ్బందులచేత రైతులు రెండవసాగు చేయలేకుండా ఉన్నారు. అట్టివారిపై కనీసం first crop కు రెమిషన్ ఇచ్చినటువంటి ప్రాంతాలలో పన్నులు విధించవద్దని కోరుతున్నాను.

శిస్తులు పెంపకం విషయంలో నా అభిప్రాయం మనవిచేస్తున్నాను. సన్నకారు రైతుపైన శిస్తుపెంచవద్దు అనే తీవ్రవాదిని నేను. పెద్దలమీద వేయదలచుకొంటే, ఇదివరకు కర్నూలులో వేసినట్లుగా ఒక గ్రేడెడ్ సర్చార్జి వేయండి. వ్యవసాయ ఆదాయం మీద పన్ను వేయాలంటే అది పెద్దసమస్య. రావలసిన ఆదాయం లెఖ్ఖలు తీయాలి. Cost of production, జమాఖర్చులు, వీటన్నింటికి లెఖ్ఖలు తీయవలసినపని చాలా ఉంటుంది. ఇందుకు ప్రత్యేక సిబ్బంది వేసి ఆపని చేయించవలసి ఉంటుంది. వీటిలో అన్యాయం జరగవచ్చును. Cost of living పెరిగిపోయిన ఈ రోజులలో శిస్తు పెంచటం చాలా అక్రమమని కర్నూలు శాసనసభలో కూడా నేను చెప్పి ఉన్నాను. నీటి వసరులు మనం కలుగజేస్తున్నాము. 10 రు॥ లోపుశిస్తు తీసివేయమని నేను అనను. కాని ఈ ఇరిగేషన్ సౌకర్యాలతోపాటు డ్రయినేజ్ సౌకర్యాలు మనం పూర్తిగా కలిగించియుండలేదు. వేలాది ఎకరాలు ఇంకా మునిగి

పోతున్నాయి. రైతులు ఆందోళన చేస్తున్నారు. మొదటి పైరులు పోవడం వల్ల రైతులు రెండవ పైరులు అడుగుతున్నారు. అవి శాంక్షన్ చేస్తువుండడం వల్ల ఈ మురుగు కాలవలు త్రవ్వటం జరగటం లేదు. ఉప్పు టేరు స్కీము అలాగే ఉండిపోయింది. కొల్లేరు పథకం ఏస్టేజీలో ఉందో ఏమయిందో తెలియదు. ఈ ఉప్పుటేరు లెవల్స్ కూడా పెరిగి మురుగు కాల్వలలో మురుగు ఎదురు నడుస్తోంది. రేపు ఈ బుడమేరు తీసుకవచ్చి కట్టలు వేసి ఉప్పుటేరులో పెట్టేటట్లయితే ఇంకో అడుగు నీరు పెరుగుతుందని అంటున్నారు. అప్పుడు మురుగు కాల్వలు వెనక్కు నడచి మురుగు సముద్రములోనికి పోలేని పరిస్థితి వస్తుంది. ముఖ్యంగా ఇరిగేషన్ సౌకర్యాలు కలుగజేసి త్రాగు నేజి సౌకర్యాలు కలుగజేయని బీద పొలాలు అనేకం ఉన్నప్పుడు వాటి పైన శిస్తు పెంచే ఆలోచనలో ఉన్నామని చెప్పటం సమంజసం కాదని మనవి చేస్తు వున్నాను. అయితే రాష్ట్రంయొక్క ఆదాయం తక్కువగా ఉన్నది. అనేక ఖర్చులు ఉన్నాయి. అనేక మంది అనేక డిమాండ్లు చేస్తున్నారు. మనకు లోటు బడ్జెటు ఉన్నదని నాకు తెలుసు. అందుచేత ఒక గ్రేడెడ్ స్కేలులో చేయవలసి ఉన్నది. సర్ఛార్జి యేదైన వేయవలసిందేగాని సన్నకారు రైతుల మీద మాత్రం పన్ను పెంచవద్దని మనవి చేస్తున్నాను.

ఇక మరొకవిషయం చెబుతున్నాను. నేను యిక్కడకు బయల్దేరేముందు కొంతమంది గ్రామోద్యోగులు నన్ను కలుసుకుని, "మీరు తిరిగివచ్చేటప్పటికి మాజీతాలు ఎంతో కొంత పెరిగేటట్టు చూడవలసినదిగా రెవిన్యూ మంత్రిగారికి నచ్చచెప్పవలసినదనీ, ప్రభుత్వాన్ని ఒప్పించవలసినదనీ" చెప్పారు. అయితే మంత్రిగారు, "ఒకప్రక్కను శిస్తుయేమీ పెంచవద్దని అంటూనే మరొక ప్రక్క గ్రామోద్యోగుల జీతాలు పెంచమని అనడం సమంజసమేనా? అనవచ్చు. ఇదంతా చాలా జటిలమైనప్రశ్న, ఇంతవరకు మంత్రిగారు చాలా ఓర్పుతో ఉన్నారు. వాళ్ళమీద కఠినచర్యలు తీసుకోకుండా వున్నారు. ఒకవేళ ఎవరైనా కలెక్టర్లు చర్యతీసుకున్నట్లయితే అవి తాత్కాలికంగానే వుంటాయనీ యిదంతా మంత్రిగారు కూలంకషంగా చర్చించి వారికి ఎంతో కొంత token గా నైనా సరే జీతాలు పెంచుతారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : నాసమాధానం వారేచెప్పారు. వారితోచెప్పారు కనుక వారే కబురు తీసుకువెళ్లాలి. ముందర జమాబందీకి వెళ్ళి క్రమశిక్షణ దేశంలో అట్టేపెడితే నేను మళ్లా మంత్రిగారితో మాట్లాడుతానని సమాధానం చెప్పమనండి.

శ్రీ కె. అప్పారావు : తప్పకుండాచెబుతాను. Indiscipline ఎంతమాత్రం సహించను. మన భూమిశిస్తు కుంటుపడే పరిస్థితిని ఎంతమాత్రం సహించను.

తగురీతిగా వారికి చెబుతాను. కాని మంత్రిగారు మాత్రం వారు ఒక మెట్టుపైకి ఎక్కినప్పుడు ఒక మెట్టు వీరు క్రిందికి దిగి ఏదోవిధంగా...

శ్రీ కె. వెంకటరావు : ఏమిటి మెట్టు? ప్రభుత్వోద్యోగికి మట్టెక్కడ మేమిటి? చేయవలసిన duty వెనక్కు పెడుతూ ప్రభుత్వాన్ని స్తంభితం చేస్తాం అని ఛాలెంజి చేస్తుంటే మెట్టువారు ఎక్కడ మేమిటి? ముందర వేసిన అడుగులన్నీ వెనక్కు వేసుకుని జమాబందీ పూర్తిచేస్తే వారు జీతాలగురించి గౌరవసభ్యులు సిఫార్సుచేయవచ్చు, మనం ఆలోచించవచ్చు. కాని అరాచకత్వం దేశంలో వున్నంతసేపూ మాత్రం గౌరవసభ్యులు శాసనసభలో వారితరపున మాట్లాడడం ధర్మంఅయిన విషయం కాదు.

శ్రీ కె. అప్పారావు : కాని ఒక చిన్నవిషయం. ఇక్కడ యీ మునసబు కరణాల ప్రతినిధులకు, మంత్రిగారికి మధ్యజరిగిన సంభాషణలు. రాయబారాల ఫలితాలు, మంచిచెడ్డలు మాకు పూర్తిగా తెలియకపోవడంవల్ల కేవలం పత్రికలలో పడిన వార్తలపై ఆధారపడి నాకు చెప్పినదానినిబట్టి మేము మాట్లాడడం జరుగుతుంది. ముందుగానే తమ ప్రారంభోపన్యాసంలో ఆ వివరాలు కొంతచెప్పినట్లయితే మేము దానికి తగినట్లుగా చెప్పడానికి సావకాశం వుండేది. మంత్రిగారు తమ అంత్యోపన్యాసంలో చెబుతానన్నారు. అయినప్పటికీ కూడా వారి యెడల ఔదార్యం కనపరచి, వారు తమ బాధ్యతలను గుర్తెరిగి నట్లుగా వ్యవహరించడానికి సిద్ధపడినట్లయితే వారికి జీతాలను పెంచే విషయం చూడండి. ఈ వేదికపై యింకోసారి చెప్పడానికి అవకాశంరాకపోవచ్చుననే ఉద్దేశ్యంతోనూ, చెప్పవలసిన బాధ్యత నాపై వుందికనుకనూ చెబుతున్నాను. తరువాత రెవిన్యూమంత్రిగారిని అనవసరంగా కొన్నిసంస్కరణలలో లాలూచీగా జాప్యం చేస్తున్నారని కొంతమంది సభ్యులు అన్నారు. అది ఎంతమాత్రం బాగుండ లేదు. వారు కేవలం భూస్వాములయొక్క ప్రతినిధి అని నేను అనుకోవడం లేదు. ప్రజలందరియొక్క ప్రతినిధి. 'లాలూచీ' అనేటటువంటి పదం మనం వారికి అంటగట్టడం చాలా అన్యాయం. అందులో భూసంస్కరణల విషయంలో, land revenue విషయంలో వారు కూలంకషంగా అన్నివిష యాలు తెలిసినవారు. ఆర్థిక మంత్రిగా వున్నవారు రెవిన్యూశాఖకు మారాలంటే ప్రప్రథమంగా సంతోషించినవాడను నేను. వారే యిప్పుడు బంజరుభూముల విషయం కూడా పరిష్కరించాలని నేను మరొకసారి మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకయ్య (అద్దంకి) : Point of information, Sir. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు కాంగ్రెసుపార్టీ బెంచీలపై కూర్చున్నారు. వారు ఎప్పుడు కాంగ్రెసు పార్టీలో చేరారో తెలియజేస్తారా?

Mr. Chairman : The Hon. Member may please ask him.

శ్రీ కె. వెంకటరావు : ఆయన చాలాకాలం కాంగ్రెసులోనుండి వెళ్ళి పోయారు కాబట్టి ఎప్పుడు వెళ్ళిపోయారని అడిగితే న్యాయంగా వుంటుంది.

*శ్రీ పి. సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా ! గౌరవనీయ మంత్రి గారు తీసుకువచ్చిన డిమాండును నేను బలపరుస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో యినాంలు, జిరాయితీలు మొదలయిన భూములున్నాయి. అక్కడ యీ కౌలుదారీచట్టం సక్రమంగా లేకపోవుటచేత రైతులకు, భూఖామందులకు అనేక తగాదాలు ఏర్పడి, వారు కోర్టులకు వెళ్లుతున్నారు. అవి నేటివరకు పరిష్కరింపబడలేదు. కాని మొన్న యీమధ్య నరసన్నపేటలో 10 మంది రైతులు వెళ్లి ఆరేడుగురు మందివున్న కుటుంబాన్ని చంపేశారు. ఈ చట్టం సమగ్రంగా వుంటే యీ తగాదాలుండవు. కుటుంబాలు నాశనం కావు. అందు చేత యిప్పటికైనా ఆ చట్టాన్ని సమగ్రం చేయవలసినదని ఆ ప్రజల తరఫున మంత్రిగారితో మనవిచేస్తున్నాను. రెండోది భూమి ceiling విషయం. మనం ఆంధ్రరాష్ట్రంలో వున్నప్పటినుంచీ భూములకు ceiling పెడతామని అనుకునే వస్తున్నాం. నేటివరకు అది అమలులోకి రాలేదు. కాబట్టి యిప్పటికైనా సమగ్రంగా చూచి ఒక పరిమితిలోకి తీసుకురావలసినదని మంత్రిగారికి చెబుతున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో మాకు ప్రాజెక్టులు లేవు. మా భూములన్నీ చెఱువుల పైననే ఆధారపడివున్నాయి. పది ఎకరాలలోపు చిన్నచిన్న చెఱువులే వున్నాయి. అవి మరమ్మతులు లేక పాడయిపోతున్నాయి. వాటికి మరమ్మతులు చేయించాలని కలెక్టరుగారి దగ్గర ప్రజలు అలజడిచేస్తుంటే సరిగా యిరిగేషను సౌకర్యాలు చేయించకుండా వున్నారు. నేను యిదివరకే యీ విషయం శాసనసభలో చెప్పినప్పటికీ మంత్రిగారు చర్యతీసుకోలేదు. ఇప్పుడైనా చర్యలు తీసుకుంటే అక్కడ పంటలు పండడానికి అవకాశంవుంది. విశాఖపట్నంజిల్లాలో వరిపంటలు పండవు. శ్రీకాకుళం జిల్లా నుంచి వరిపంట అక్కడకు వెళుతూంటుంది. అందుచేత శ్రీకాకుళం జిల్లాలో చెఱువులు మరమ్మత్తు చేయించినట్లయితే అధికాహారాన్నిపండించి, ప్రక్కజిల్లాకు సరఫరాచేయడానికి వీలవుతుంది. కనుక వచ్చే ఎండలలో నయినా ఆ చెఱువులను మరమ్మత్తు చేయించాలని కోరుతున్నాను. చీపురుపల్లి, పొందూరు, శ్రీకాకుళం జిల్లాకు పశ్చిమంగా వున్న జమీందారీ భూములపై శిస్తు తీసుకుంటున్నారు. గాని, చెఱువులు మరమ్మతులు చేయించలేదు. నేను లోగడ ప్రశ్న వేస్తే 'సర్వే' కాలేదు. ఆ 'సర్వే'నుంచి ఆలస్యం అవుతుందన్నారు. అది వెంటనే 'సర్వే' చేయించి, మరమ్మత్తులు చేయించాలని మరొకసారి వారికి జ్ఞాపకంచేస్తున్నాను. తరువాత నాయుడు, కరణాల గురించి మంత్రిగారు చెప్పారు. నాయుడు కరణాల గురించి వ్యతిరేకంగా ఏ M.L.A. కూడా చెప్పడు. వారిని సాధించమని ఎవరు చెప్పారు ? ఎవరూ చెప్పరు. వారు

సరిగ్గా సమగ్రంగా వచ్చినప్పుడు జీతాలు కొంతవరకు పెంచవలసినదని మనవి చేస్తున్నాను. ఏమంటే ప్రొద్దుటినుంచి సాయంత్రంవరకు తహశీల్దారు వచ్చినా, కలెక్టరు వచ్చినా, ఎవరు వచ్చినా వారికి వౌకరు అంటువుంటారు. కాఫీ కావాలంటే, మరొకటి కావాలంటే సప్లయి చేస్తూంటారు. ఎక్కడనుంచి తెస్తారు? పూర్వపు రోజులు కావివి. ఇవి ప్రజాస్వామ్యపు రోజులు. ఈ రోజులలో నాయుడు కరణాలను చూచేవారెవరూ లేరు. ఇంతకుపూర్వం సోదర సభ్యులెవరో చెప్పారు. కరణం రైతును వచ్చి తన భూమిని దున్నమంటే 10 ఎడ్లు రావడం దున్నడం జరుగుతుందన్నారు. అది సరికాదు. ఇప్పుడు ప్రతివాళ్ళు ప్రతి ఊర్లో రెచ్చిపోయారు. వారినాడు నాయుడు కరణాలయొక్క బాధ్యత మీద వున్నవారు కారు. అందుచేత నాయుడు కరణాల జీతాలు, వారు ఇక దారిలోకి వచ్చినప్పుడు కొంతయినా పెంచాలని మరొకసారి మనవిచేస్తున్నాను. తరువాత గ్రామ బంజర్లను రాజకీయ బాధితులకు యిచ్చేస్తున్నారు. అందువల్ల పశువులకు మేతకు గడ్డి లేకపోవడమేకాక అవి నిలవడానికికూడా జాగాలేదు. మందలు మేపుకొనేవీ, మనుష్యులను కాల్చేవీ అయిన బంజరుభూములు శ్రీకాకుళంలో రెండున్నాయి. అక్కడ Electricity కాలూకు కేంద్రం Water Works వగైరా పెట్టేశారు. చెఱువు గర్భాలుకూడా రాజకీయ బాధితులకు యిచ్చేశారు; పశువులు ఉసూరుమంటూవుంటే మనకు ఎంతపండినా శ్రేయస్సు ఉండదు. ఇదివరకు మనం 10 రూపాయలలోపు శిస్తులేదని కొన్నిరోజులు చెప్పాము. ఇప్పుడు పన్నులన్ని రైతుమీదే ఎక్కువపడుతున్నాయి. సర్చార్జి వేశారు. భూమికి అదనంగా రెండోసారి నీరు తీసుకుంటే పన్ను వేస్తున్నారు. ఆ విధంగా వేయకుండా పేదరైతులమీద పన్ను తగ్గించి మరొకదానిమీద దేని మీదనైనా వేస్తూ వారిమీద వేయకుండా వుండాలని వారి తరపున మంత్రిగారికి మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. ఎల్. నరశింహారావు: అధ్యక్షా! ఇప్పుడు రెవిన్యూ శిల్లా పరిపాలన వగైరా డిమాండ్ల మీద చర్చ జరుగుతున్నది. రెవిన్యూ శాఖ గురించి నాకు అనుభవం లేని ఆంధ్ర ప్రాంతంలో ప్రేలు పెట్టడం కంటే తెలంగాణా ప్రాంతములో జరిగే వ్యవహారాలను గురించి క్లుప్తముగా చెబుతాను. మంత్రిగారు తమ ప్రారంభోపన్యాసములో భూ సంస్కరణల గురించి చెప్పారు. "తెలంగాణా ప్రాంతములో ఒక కవులుదారీ చట్టం అమలులోకి వచ్చినదని ఆ చట్టం ఇక్కడ సమస్యలన్నింటిని బాదాపు పరిష్కరించిందని" చెప్పారు. పరిమితిని ఏర్పాటు చేయడంలో కొన్ని భూముల మీద కౌలుదారులకు యాజమాన్యం హక్కులు కల్పించడంలో ఈ చట్టం సమస్యలు పరిష్కరించినది అన్నట్లు చెప్పారు. ఆ చట్టంలోను దాని అమలులోను చాలా లోపాలు జరిగివుంటాయి. విషయాన్ని తెలుసుకోవలసిన అవసరంఉన్నది. తెలంగాణాకు సంబంధించిన విష

యాలలో పరిచయం ఏర్పరచుకొనడం మంత్రిగారికి ఇదే ప్రారంభం. కౌలు దారీచట్టం చూడడానికి చక్కగావున్నా, భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకంటే ముందడుగు వేసినట్లు కనిపించినా, ఈ శాసనాన్ని అమలు చేయడంలో జరిగిన ఆవకతవకలను క్షుణ్ణంగా తెలుసుకొని ఈ చట్టాన్ని ఈ స్వరూపములోనే ఉంచడమా, లేక దానిని సవరిస్తే బాగుంటుందా; అనే విషయాన్ని ఆలోచించాలి. దీనితోబాటు 1954 లో కాసరపాణి preparation అంటూ ఒక కార్యక్రమం ప్రారంభించబడింది. భూమిమీద Possession కలిగియున్నవారి హక్కులను నిరూపించడం కోసము రికార్డును తయారు చేస్తున్నాము అన్నారు. మరి ఒక దృక్కోణం నుంచి పరిశీలించినట్లయితే ఇది అచ్చంగా కౌలుదారీ చట్టములోని వివిధ సెక్షన్లను దెబ్బకొట్టడానికే వచ్చినట్లు కనిపిస్తుంది. హైదరాబాదు నవాబు క్రింద ఉన్నప్పుడే అనుమతి లేకుండా క్రయవిక్రయాలను, అంటే బినామ అమ్మకాలను, నిషేధిస్తూ ఉత్తరువులు జారీచేయడం చట్టం అమలులోనికి తేవడం జరిగింది. ఈ రోజువరకు ఇవి అమలులో ఉన్నాయి. 1954 లో కాసరపాణీలు వచ్చినప్పుడు సాదా కాగితాల మీద జరిగిన క్రయవిక్రయాల క్రింద కొనుక్కున్నవారిని యజమానులుగా 15 వ కానాలో చేర్చాలని చెప్పారు. ఖమ్మం జిల్లాలో 38 (E) అమలు జరిగింది. తరువాత 87 (A) కు సంబంధించిన ఒక సవరణచట్టం తీసుకరావడం జరిగింది. ఈ రోజున 58 (C) అమలు కాబోతున్నది. వీటిని పేరుగా దెబ్బకొట్టినారనే సంగతి అర్థం చేసుకోవలసియున్నది. అనుమతి లేకుండా భూస్వాములుచేసిన అమ్మకాల క్రింద కొనుక్కున్న వారి పేర్లను కాసరపాణీలో చేర్పించడమే కాకుండా ఈ సెక్షలనుంచి తప్పించడానికి వారు బంధువులపేర అమ్ముకున్నట్లు యితరత్రా చేసినట్లు వ్రాసుకొనడం జరిగింది. హిందూన్యాయ శాస్త్రమును అనుసరించి విభాగాలను ఆపడానికి హక్కులేదు అంటున్నారు. దానిని అగీంకరించవలసినదే. కాని ఎవరు భాగములను పంచమని అడగడానికి హక్కు కలిగిఉన్నారనే విషయాన్ని కూడా ఆలోచించవలసి యున్నది. విభజనలో అక్కలపేర, చెల్లెళ్ల పేర, బావపేర, మామపేర, అత్తపేర వ్రాసిన పట్టాలు అనేకంఉన్నాయి. హిందూన్యాయశాస్త్రం ప్రకారమైనా ఇటువంటి హక్కులేదు. పిల్లలకు మాత్రము వ్రాసుకునే హక్కుఉన్నది. బంధువులందరిపేర విభాగాలు జరుపుకొనడానికి వీలులేదు. అమ్ముకున్నవారున్నా విభజనజరిగినా 18వ కానాలో వ్రాయాలని అన్నారు. అమ్మినట్లు నలుగురికి చూపించి 108 ఎకరాలు లేకుండా చేసుకొని 38 (E) తమకు వర్తించకుండా కొంతమందిచేసుకున్నారు. దీనివల్ల యాజమాన్యం హక్కు రావలసిన రక్షితకవులుదారులు దెబ్బతిన్నారు. 87 (A) వచ్చింది. 1 ఎకరాలు లేక మూడు కుటుంబ క్షేత్రాలున్న వానికి ఉన్న కవులుదారులందరినీ రక్షితకవులుదారులుగా పరిగణించవలసి యుండెను. కాని

ఈ విభజనలవల్ల 164 ఎకరాలలోపల వచ్చినారు holding లెక్క తయారు చేసినప్పుడు అమ్మినవన్నీ holdings లోనుంచి తీసివేస్తే 150 ఎకరాలుholding మాత్రమే ఉన్నట్లు కనిపించింది. 37 (a) 38 (e) లకు కూడా దెబ్బకొట్టడం జరిగింది. ఈ రోజున Ceiling కు పైనఉన్న భూములను పంచాలన్నప్పుడు ఖమ్మం జిల్లాలో భూమితక్కువగా కనిపిస్తోంది. పెద్దఎత్తున భూమిని పంచడానికి అవకాశాలున్నాయని వెనుకటి లెక్కల ప్రకారం ఆనాటి Land Commission declare చేయడం, ప్రకటనలు చేయడం, రేడియోలో చెప్పడం కూడా జరిగింది. ఈ మూడు సెక్షనులు దెబ్బకొట్టడానికి ప్రయత్నం చేశారు. అందులో successful అయినారు. ఈ విషయాన్ని ఏ విధంగా సరిచేయగలమనే విషయాన్ని ఆలోచించాలి. కాసరపాణీలో వ్రాసిన వ్రాతలను రద్దుచేద్దామా, అనే సమస్య ఒకటిఉన్నది.

శ్రీ కె. వెంకటరావు: కాసరపాణికి legal value ఏమిటి? Stamped paper మీద sale deed వ్రాసుకోకుండా కాసరపాణీలో holder ను అని వ్రాసుకున్నంత మాత్రాన భూమి అతనికి సంక్రమిస్తుందా, లేదా? ఈ విషయమై legal position ఏమిటి?

శ్రీ కె. యల్. నరసింహారావు: ఆ విషయం రెవిన్యూ బోర్డువారు పరిశీలన చేశారు. ఆలోచించి 14-5-57 న ఒక సర్క్యులరు జారీచేసినారు.దీనివల్ల క్షేమంకలుగుతుందా; నష్టంకలుగుతుందా అనే విషయం ప్రజాప్రతినిధులమైన మనం ఆలోచించవలసియున్నది. కాసరపాణీలలో వేసిన ఈ entries కారణంగా ఈనష్టాలన్నీ కలిగాయనే విషయం స్పష్టంగాఉన్నది. ఒకప్రక్కన వీటిని ఒప్పుకుంటూ కాసరపాణీలోని వ్రాతలను suo motto రద్దుచేస్తే ఎవరునష్టపోతారు? పేదరైతాంగం భూస్వాములనుంచి పెద్దమొత్తానికి కొనుక్కున్న క్రయవిక్రయాలన్నీ అందులోనికే వస్తాయి. ఈరోజున రిజిష్ట్రేషన్ జరిగి మార్పిడి జరిగితేనే కాసరపాణీలో ఉంచాలనీ, లేకపోతే అటువంటివారిని కాసరా రిజిష్టరులో నుంచి రద్దుచేయాలని కోరుతున్నారు. ఆవిధంగా రద్దుచేస్తే జరిగేదేమిటి? ఎకరానికి కొన్నివందలు ఇచ్చి ఒకరైతు కొనిఉంటే మరల ఈరోజున పెద్ద మొత్తాలు ఇస్తేనేకాని రిజిష్టరు జరుగదు. రిజిష్ట్రేషన్ ఖర్చులు అవుతాయనికాదు నేనుచెప్పేది. భూస్వామి దగ్గరకు పోయి అడిగితే మరల డబ్బుఇస్తేనే రిజిష్టర్ చేస్తాను అంటాడు. ఇదివరలో ప్రభుత్వంకాని, రెవెన్యూబోర్డుకాని చేసినపొరపాటు వల్ల జరిగింది ఏమిటంటే - 18 కానాలో నేను భూమిలో ఉన్నట్లున్నది కాబట్టి నేను భూమిని అమ్ముకునేఅధికారాన్ని కలిగిఉన్నాను; నాకు అనుమతిఇప్పించవలసింది. అని డిప్యూటీ కలెక్టరుదగ్గర పిటిషన్ పెట్టుకోడం దానిని, ఆధారంగా చేసుకుని 18 కానాను ఆధారంచేసుకుని అనుమతిఇవ్వడం అతడుLand holder గా అమ్ముకుని register deeds పుచ్చుకోనడం జరిగింది. ఇపుడు దానిని ఒక్కకలం

పోటుతో వెనుకకు నెట్టి పారవేస్తే ఇదివరకు 18 వ కానాను ఆధారంచేసుకుని రిజిష్టరు చేసుకున్నవారి బ్రతుకు ఏమి కావాలి? 18 వ కానావల్ల సర్వహక్కులు చిక్కినాయనే భ్రమలోపడి మొత్తండబ్బును చెల్లించిన రైతాంగంఏమి కావాలి? దీనివల్ల ప్రభుత్వానికి నష్టంవచ్చిందన్నమాట నిజమే. నేను ఒప్పుకుంటాను. Oral sale deeds వల్ల సాదాకాగితాలమీద జరిగిన అమ్మకాలవల్ల జరిగిన వ్యవహారాలను లెక్కతీసి వాటిపై రిజిష్ట్రేషన్ fees రావలసినది వసూలు చేస్తే కోట్లకొలది రూపాయలు వచ్చేఅవకాశం ఉన్నది. రెవిన్యూబోర్డువారు డిసెంబరు నెలలో మరొక సర్క్యులరును జారీచేశారు. ఇక్కడ పరిస్థితులు రెవిన్యూబోర్డు సభ్యులకు తెలియవు అని ఆసర్క్యులరు చూస్తేనే తెలుస్తుంది. లావునీ వ్యవహారాలలో కొన్ని సర్క్యులర్లు బైలుదేరినాయి. భూసంస్కరణలకు సంబంధించి లావునీక్రింద కొన్ని భూములను రైతాంగానికి పంచిపెట్టాలని ఇక్కడ ఆందోళన జరగడం దానిని ఆనాటి కాంగ్రెసు ప్రభుత్వం అంగీకరించడం దానిని అనుసరించి లావునీ భూములను - గట్టునంబర్లు, పోరంబోకులు, బంచెరాయితో సహా 10% పైగాఉన్న ప్రభుత్వ భూములను - పేదరైతాంగానికి భూములు లేనివారికి పంచడానికి కమిటీలు ఏర్పాటుచేయడం జరిగింది. ఆ కమిటీలు పనిచేసినవి. ప్రభుత్వం ఆరోజులలో కొన్ని సర్క్యులర్లు జారీచేసింది. వీటిని ఆధారంగా చేసుకుని బంచెరాయి 10% పైగా ఉన్నభూములను అక్కడ ఉన్న భూమిలేనివారికి ఇచ్చే అధికారం కల్పించబడినది. 10% లోపల ఉన్నప్పటికి హరిజనులు మెట్టభూములను సాగుచేసుకుంటుంటే ఇవ్వాలని, 10 ఎకరాలకు లోపు ఉన్నప్పటికి పల్లం (wet) భూమిని కులముతో పనిలేకుండా ఎవరు సాగు చేస్తుంటే వారికి పట్టాలు ఇవ్వాలని ఇదివరకే సర్క్యులర్లు జారీచేశారు.

కాని వీటన్నిటిని ఇది కాన్సిల్ చేస్తూ 10% వుండవలసిందని ఖారీఫ్ ఖాతాలు అనేవి ఇంతవరకు పట్టాలు వున్న భూములకు వుండేవి. శిస్తు కట్టలేక వదులుకొన్న బాపతు దానిని ఇవాళ ఎవడైనా చేసుకొంటానంటే గవర్నమెంటు పూర్తిగా ఇవ్వటానికి సిద్ధంగావుంది. కాని వాటిని ఇవ్వటం సరియైనది కాదని ఈ సర్క్యులర్‌లో వున్నది. ఇదివరకువున్న సరుక్యలర్స్‌ను ఈసర్క్యులర్ పూర్తిగా దెబ్బకొడుతుంది. Wet లేకుండా dry villages ఎక్కడైతే వున్నాయో అక్కడమాత్రమే ఇది వర్తిస్తుందని ఈ wet వున్న దగ్గర మాత్రం ఈ proportion లో 10% to 15% ఆ ప్రాంతాలలో పెరుగుతూ ఉండాలని దానిలో వున్నది. అది సరియైనదికాదు. తెలంగాణాలో మీరు వెతికినట్లయితే ఏ 1% మినహాయిస్తే wet లేని వూరంటూ లేదు. అట్లాంటప్పుడు ఈ సర్క్యులర్. గత ప్రభుత్వం ప్రజానీకానికి ఏ హామీలు ఇచ్చిందో వాటిని ఏమైనా దెబ్బకొడుతోందేమో పరిశీలించవలసిన అవసరం ప్రభుత్వానికి వున్నదని నేను మనవి

చేస్తున్నాను. 24-12-1956 న రెవిన్యూబోర్డు జారీచేసిన సర్క్యులర్‌ను ఆలోచించాలని, దానిని పరిశీలించాలని నేను కోరుతున్నాను.

*శ్రీ బి. సత్యనారాయణ (మధిర) : అధ్యక్షా! మిత్రులు ఈ పద్దుమీద మాట్లాడేటప్పుడు ఖమ్మంజిల్లాలో ప్రవేశపెట్టిన భూసంస్కరణల విషయంగురించి ఘాటుగా చెప్పారు. నేనుకూడా అక్కడినుంచి వచ్చాను. రామకృష్ణరావుగారి ప్రభుత్వంచే ప్రవేశపెట్టబడిన ఈ సంస్కరణలు యథార్థమైనవని, ఆదర్శ ప్రాయమైనవని చెప్పటానికి నేను సంకోచపడను. కాని ఈ భూసంస్కరణలన్నదే చాలా చిక్కుసమస్య. గ్రామీణ ఆర్థికపరిస్థితిని చూచినపుడు కొద్దిగా వ్యవసాయంచేస్తూ తదితర అవసరాలకు భూమి లభించక బాధపడే పరిస్థితులు ఈ నాటివరకు మనం చూస్తున్నాము. మనం ఆ విషయంగురించి తరచుగా చర్చించుకొంటూ వుంటాము. కాని మనదేశ విషయాలు, వ్యవసాయ పద్ధతులు, ఆలోచించినపుడు వ్యవసాయదారులు - ఇప్పటివరకు ఏదైతే మనం tenants అని చెప్పుతున్నామో వారియొక్క ఆర్థిక పరిస్థితి- ఏవిధంగానైనా ఆ భూమి మనవారి ఆర్థికపరిస్థితి బాగుపడినట్లు కన్పించటము లేదు. ఈ reforms ఖమ్మం ప్రాంతంలో వస్తున్నాయని తెలియగానే చాలా వరకు భూస్వాముల యాజమాన్యంనుండి tenants భూమి సంక్రమింప చేసుకొన్నారు. అదేవిధంగా తక్కువధరలకే ఈ భూమి సంక్రమింప చేసుకొన్నారు. బహుశా అవి మన లెక్కలలోకి రావు. ఎందుచేతనంటే sale deeds స్వరూపంలోనే చెబుతున్నారు. అదేస్వరూపాన్ని మిత్రులు ఇప్పుడు చర్చించారు. అవి నాన్‌రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్ కాబట్టి ఇప్పుడు మనం వాటిని accept చేయవలెను. ఇదివరకు జరిగిన sale deeds ను tenants కొనుక్కొన్నారు. అక్కడ వున్న చిన్నచిన్న కౌలుదార్లు కొనుక్కొన్నారు. ఆ విధంగా వారికి sale deeds ద్వారా కొంతభూమి సంక్రమించింది. దాని తరువాత protected tenants కు 38 (E) క్రింద కొంతభూమిసంక్రమించింది. తరువాత 37 (A) క్రింద కొంతభూమి సంక్రమించింది. దానితరువాత కౌలుకు తీసుకొన్నట్లయితే అయిదు సంవత్సరాలవరకు ఆ కౌలుపద్ధతి వుండవలెనని, మూడురకాలుగా వారికి భూమిసంక్రమింప చేయబడింది. 1957 లెక్కలు పరిశీలించినట్లయితే, భూస్వాముల యాజమాన్యంలో భూమి ఎక్కువగా లేదని మనకు స్పష్టమౌతుంది. ఇవి యథార్థమైన లెక్కలు. 1947 లో మేము భూమిఉద్యమం ప్రారంభించాము. దానితరువాత ఈ సంస్కరణలు వచ్చినవి. ఈ లెక్కలు పరిశీలించినట్లయితే ఇవాళ ఈభూమి పెద్ద భూస్వాములనుండి చిన్న కౌలుదార్లకు సంక్రమించింది. కాని అది మీలెక్కలకి వచ్చేపద్ధతిమాత్రం లేదు. ఎందుకంటే మీ ఖాస్రాఫాతంలో ఈ sale deeds యొక్క స్వరూపం సెక్షన్ 13 అనుసరించి వచ్చినవి. ఖమ్మంజిల్లాలో వున్న సంస్కరణలు రాష్ట్ర

వ్యాప్తంగా వస్తున్నాయంటే ఇతరజిల్లాల వారంతా ఇప్పుడు మేలుకొనటం లేదా? 10 రూ॥ల వస్తువును ఒక రూపాయికే అమ్ముకొని ఏదోవిధంగా ఇదొక type of readjustment గా జరుగుతున్నది. అది శాస్త్రీయము కాదని రెవెన్యుబోర్డువారు చెప్పవచ్చు. కాని మనం వాటిని శాస్త్రీయము చేయాలి. అట్లు చేయకపోతే బీద కౌలుదార్లకు పెద్ద దెబ్బ తగులగలదని నేను భావిస్తున్నాను.

ఇక రెండో విషయం. గ్రామాలలో waste lands వున్నాయి. ఈ waste lands ను చాలావరకు ఉచితంగా ఇస్తున్నాము. హరిజనులకు, తదితరులకు ఇస్తున్నాము. హరిజనులకు ఇవ్వవలసిందిగా, లోగడ ప్రభుత్వం కొన్ని అధికారాలు ఇచ్చింది. హరిజనులకు కొన్ని సదుపాయములు కలుగచేయవలసినదే. మనం ఇచ్చిన హామీలు ఏవైతే వున్నాయో, వాటినన్నిటిని అమలు చేయవలసిందే.

[Mr. Speaker in the Chair.]

10% బంచరాయి తక్కువ వున్నచోటకూడా హరిజనులకు ఏ సదుపాయములు కల్గించవలెనని చెప్పబడినవో అవి కల్గింపవలెను. అట్లు ఇవ్వగా మిగిలి వున్న waste land ను అక్షన్ చేయవలెను. అది మన ప్రభుత్వ పబ్లిక్ సొత్తు. హరిజన కుటుంబములకు తదితర backword classess కు కూడా ఇండ్లు కట్టుకోటానికి 10 గజాల స్థలంకూడా సంక్రమించే అధికారం లేదు. ఈ విధంగా sales proceeds నుండి వచ్చే ఆదాయం, waste lands నుండి కాని మిగతా lands నుండి కాని - బహుశా తెలంగాణా భూభాగంలో ఎక్కువగా మనకు సంక్రమిస్తుందని నా భావం - ఆ ఆదాయం ఇండ్లు కట్టుకోటానికి, నివాస స్థలాలకు ఉపయోగిస్తే చాలా బాగావుంటుంది. అది అందరికి లాభదాయకమైన పద్ధతి అని మంత్రిగారికి నేను సూచిస్తున్నాను. అప్పుడే వారికి ఇళ్ళు కట్టుకొనే దానికి స్థలాలు మనం పంచుతాము. Landless people కు land ఇవ్వటం అని కాదు. వుండటానికి ఇండ్లు కట్టుకోటానికి ఈనాడు స్థలం లేనటువంటి పరిస్థితిలో వుంది మన గ్రామీణ ప్రజానీకం. కనుక దానిని పునః పరిశీలనచేసి ఈ విధమైన భూములను అక్షన్ చేయించి, గ్రామాలలో, జిల్లాలలోని ముఖ్య ప్రాంతాలలో housing కొరకు ఆ స్థలాలను వారికి ఇప్పించాలని లేకపోతే హరిజనులు గ్రామాలలో నివాస స్థలాలులేక చాలా బాధపడతారని నేను మనవి చేస్తున్నాను. మనం ఈ బడ్జెటు చూచినపుడు గ్రామాలకు ఎక్కువ డబ్బు పొయపరచినట్లు నాకు కనబడలేదు. అందుకొరకు ఎటువంటి సదుపాయములూ చేసినట్లు నాకు కనబడటంలేదు. కాబట్టి అటువంటివి చేయటం చాలా ఉచితమని నేను మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా మా తెలంగాణా ప్రాంతంలో, కొన్ని గ్రామాలలో గ్రామ సమ్మోహిత అనే పట్టాలు వున్నాయి. సమిష్టి పట్టాలు వున్నాయి. ఈ సమిష్టి పట్టాల పద్ధతి గతంలో వున్నది. ఇతర జిల్లాల పరిస్థితి నాకు తెలియదు కాని మా ఖమ్మం జిల్లాలోమాత్రం వున్నది. అక్కడ సమిష్టిగా ఈ వ్యవహారము జరగటములేదు. అక్కడ వ్యక్తులవే పట్టాలు కాబట్టి తమ ప్రాబల్యం అనుసరించి కొన్నిభుక్తం చేసుకొంటున్నారు. కొంతసద్వినియోగం జరిగినా, దుర్వినియోగం కూడా జరుగుతోంది. ఈ గ్రామ సమ్మోహితపట్టాల lands యొక్క విషయాన్ని మంత్రిగారు తప్పకుండా పరిశీలిస్తారని సమిష్టిగా ఉపయోగించి, దానిని ప్రజోపయోగంగా మారుస్తారని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా కొన్ని గ్రామాల లోని పరిస్థితి ఇబ్బందికరంగా వుంది. పశువులు బీదవాడి ఇంటికి వదలినట్లయితే ఆ భూములలోనికే, ఆ పట్టా land లోనికే ఆ పశువు వెళ్లవలెను. కాని కొన్ని చోట్ల నిరోధాలు విరోధాలు కల్గుతున్నాయి. కొంతమంది భూస్వాముల భుక్తంలో, అక్కడవుండే పటేదార్ల భుక్తంలోవున్న సమిష్టి ఆస్తి విషయమును పరిశీలించాలని మనవిచేస్తున్నాను.

ఇక ఇర్రిగేషన్ విషయం వుంది. ఆంధ్రప్రాంతములో 200 ఎకరాల వరకు వున్న ఆయకట్టు కల భూములు రెవిన్యూ డిపార్టుమెంటు యొక్క అధిపత్యంలో వున్నాయి. మా దగ్గర 10 ఎకరాలే అన్నారు. ఇక్కడ మైనర్ ఇర్రిగేషన్ సోర్సెస్ యొక్క పరిస్థితి చాలా దుర్భరంగా వుంది. ఎన్నడు మట్టి పోసే పరిస్థితిలేదు. రైతులే ఏదైనా చేసుకోవాలి. కొన్ని విషయాలు నా దృష్టికి వచ్చినవి వున్నాయి. రైతులు మన్ను పోసుకొంటే, పర్మిషన్ లేకుండా ఎందుకు పోసుకొన్నారయ్యా ? అనే పరిస్థితులు కూడా నాకు తెలిసినవి వున్నాయి. మధిర తాలూకా ఒక గ్రామంలో "పర్మిషన్ లేకుండా చెఱువు గట్టుమీద మన్ను ఎందుకు పోశారయ్యా" అని అనటం జరిగింది. కాబట్టి ఈ మైనర్ ఇర్రిగేషన్ సోర్సెస్‌ను 200ఎకరాల ఆయకట్టు కలిగినదానిని రెవిన్యూబోర్డు క్రింద వుంచి, 'ఎమర్జన్సీ రిపేర్స్' కు కొన్నివేల రూపాయలు ప్రతి సంవత్సరం కలెక్టరు ఆధిపత్యంలో వుంచి వాటిని బాగుచేయించటం చాలా ముఖ్యం.

P. W. D. మిగతా మేజర్ వర్క్‌ను చూస్తుంది కాని చిన్నచిన్న పనులను త్వరితగతిని చూడలేదని నేను భావిస్తున్నాను. రెవిన్యూ ఆఫీసర్లు వున్నారు. రాజీనామా లిచ్చిన గ్రామోద్యోగులు, రాజీనామా ఇవ్వనివారి విషయం నేను మాట్లాడటంలేదు. వారిసమస్యను తమతో సర్దుబాటుకు తెస్తారని ఆశిస్తున్నాను. మిగతా వుద్యోగస్తుల ఆర్థిక పరిస్థితి బాగాలేదు కనుక వారి విషయం పరిశీలన చేయాలి. వారు కోరినా కోరకపోయినా, వారి ఎడల మనకున్న గురుతర బాధ్యతలను తప్పకుండా నెరవేర్చాలి.

మా తెలంగాణాలో మాదిరిగా ఆంధ్రప్రాంతములో కూడ సేత్ సెందీలు, నీరుడీలు ఈనాములు ఉన్నాయని నేను భావిస్తున్నాను. ఇనాము భూములకు పట్టాలు యివ్వమని ఆర్డరు వేశామేగాని, పట్టాలు రాకముందే కొంత మంది అమ్ముకుంటున్నారు. దానివల్ల రేపు మనయొక్క ప్రభుత్వ యంత్రాంగములో ఏది అయితే ఉన్నదో గ్రామము ప్రభుత్వానికి ముఖ్యమైన పునాది గనక అది నడపడములో చాలా యిబ్బంది కలుగుతుంది. సేత్ సెందీ యీనాములు నీరుడీల యీనాములు కలిగినవాళ్ళు హరిజనులుగా ఉన్నారు. మనము గ్రామాలకు పోతే భూములమీద గొలుసు పట్టటానికి వాళ్ళు రావలసి యున్నది. ఆ ఇనాముల విషయములో ప్రభుత్వము యిచ్చేటటువంటి compensation లక్షలుగా ఉండదు. గనుక వాటిని యీనాములుగానే ఉంచేటట్ట యితే వాళ్ళు అక్కడ గ్రామాలలో ప్రభుత్వానికున్న అవసరములను తీర్చటానికి వీలుగ ఉంటుంది. అది వారికి కూడా క్షేమకరముగ ఉంటుంది. వారికి క్రమ మైన భూములను యివ్వకపోతే వారి అన్నదమ్ములే వారిలో వారికి తగాదాలు పెట్టి అవి అమ్మించి తీసుకునే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఈ మాదిరిగా చిన్న చిన్న యీనాములు ఏవి అయితే ఉన్నవో ఆ గ్రామం పరిస్థితులనుబట్టి వాటిని retain చేయవలసిందిగా కోరుతున్నాను. ఇంకను నేను చెప్పవలసిన విషయాలు ఎన్నో ఉన్నవి. కాని యిప్పుడు నాకు టైము లేదు. అందువల్ల నేను సెలవుతీసు కుంటున్నాను.

*శ్రీ వి. సుబ్బారావు (బూరుగుపూడి) : అధ్యక్షా, ఎన్నో సంవత్సరాలుగా ఎంతో కష్టపడి సాగుచేస్తున్నటువంటి పోరంబోకు భూములు యిప్పటివరకు కూడ హరిజనులకు పట్టాలు యివ్వకుండ ప్రభుత్వం విపరీతమైన penalties వేస్తు న్నందుకు నేను చాలా విచారపడుతున్నాను. ఎందుకంటే, సుమారు పది, పన్నెండు సంవత్సరముల నుంచి ఎందుకూ పనికిరానటువంటి పోరంబోకు భూములను నానా యిబ్బందులు పడి, సాగుకు లాయకీగాఉండేవరకు మరమ్మతు చేస్తూ, ఎప్పటికైనా పట్టాలకు యిస్తారని ఆశతో సాగుచేసుకుంటుంటే, ఆ భూములకు పట్టాలు యివ్వకుండా ఉండడము వల్ల, వాళ్లు ప్రభుత్వము విధిస్తున్న penalties కట్టుకోలేకుండ చాలా బాధపడుతున్నారు. అందువల్ల యీ విషయ ములో హరిజనులకు ప్రభుత్వము ఎడల చాలా అసంతృప్తి కలుగుతుందని నేను మనవిచేస్తున్నాను. ఈ భూములు అనేకము అటు ప్రభుత్వానికి గాని, యిటు గ్రామానికి గాని ఏవిధమైన ఆటంకములులేనివి ఎన్నో ఉన్నవి. అయితే గ్రామ లెక్కలలో మాత్రము యివి పోరంబోకుభూములు అనే ఆక్షేపణ తీసుకునివచ్చి నందువల్ల వీటికి పట్టాలు యివ్వడము జరగడములేదు. కాని నిజముగా భువము ఆ భూముల మీదకు వెళ్లి చూస్తే అవి ఎవ్వరికీ గూడ ఆక్షేపణ లేనట్లుగానే కన్పిస్తాయి. గ్రామ కరణముతో లేక రెవిన్యూ యిన్స్పెక్టర్లో ఎవరో చూచి,

హరిజనులు సాగుచేసుకోవడము వల్ల అక్కడ స్థానికంగా ఉండే అనేక కారణములతో, అసూయకొద్దీ, ఏదోరకమైన అటంకములున్నాయని స్థానిక ఉద్యోగస్థులు వ్రాసినంతమాత్రాన యీలాంటి ఆక్షేపణలు తీసుకునివచ్చి విపరీతమైన penalties వేస్తూ పట్టాలు యివ్వకుండడం జరుగుతున్నది. ఇందులో న్యాయము ఏమీలేదని మనవిచేస్తున్నాను. అవే భూములను ఒక్కొక్క సంవత్సరములో ఒక్కొక్క రెవిన్యూ అధికారులు ఆక్షేపణలు ఏమీలేవని కూడ వ్రాస్తారు. ఇంకొకరు యింకొక సంవత్సరములో ఆక్షేపణలు ఉన్నవని వ్రాస్తారు. యీ పోరంబోకు భూములన్నీ అన్నివర్గములవారే కాకుండా అన్ని వర్గముల శాసనసభ్యులు హరిజనులకు యివ్వవలసిందేనని తీవ్రంగా చెబుతున్నారు. అందువల్ల యీ విషయము ఎంత త్వరలో పరిష్కారము చేస్తే అంత మంచిదని చెబుతున్నాను.

తరువాత లంకభూముల విషయములో పూర్వము Non Co-operation రోజులలో న్యాయముగ శిస్తుకట్టే హరిజన్ సొసైటీలకు యివ్వడము జరుగుతూ వచ్చింది. అయితే యీనాడు ప్రభుత్వము Three years average rate అని విధిస్తున్నారు. ఇది చాలా హెచ్చురేటు అగుటవల్ల యీ సొసైటీలు ఆ శిస్తులు కట్టుకోలేక బకాయిలు పెట్టారు. ఈ బకాయిలు వసూలుచేయటానికి వారికి ఉన్న కొంపలు వేలము వేయడము జరుగుతున్నది. ప్రస్తుతము బకాయిలు లేనటువంటి సొసైటీలకు లీజుకుయివ్వమని application పెట్టినప్పుడు, ఆ applicationను reject చేసి, ఎక్కువ పాట పెట్టినవారికి confirm చేస్తున్నారేగాని యీ సొసైటీల యొక్క applications ఏ విధముగాను consider చేయడములేదని చెబుతున్నాను. అందువల్ల యీ three years average rate అనే పద్ధతివల్ల యీ సొసైటీలు ఏవిధముగాను బాగుపడడములేదు. కాబట్టి యీ సొసైటీలకు తక్కువ చేసి న్యాయమైన రేటు అంటే ఎకరానికి నాలుగు, అయిదు రూ.లు, లేకపోతే పది రూపాయలు చొప్పున నిర్ణయించి లీజుకుయిస్తే, యివి అభివృద్ధి కావటానికి అవకాశము ఉంటుంది. లేకపోతే యీ సొసైటీలు ఉండికూడ ప్రయోజనము లేదు. Hoodeమూరు లో హరిజనులకు, యిళ్ళు కొట్టుకొని పోయినవారికి యిళ్ళు కట్టుకోటానికి అప్పులు యిచ్చారు. వరద వైపులో వాళ్ళయొక్క కొలములు కాకుండ యితర ఆస్తులుకూడ కొట్టుకునిపోయినవి. దానివల్ల వాళ్ళకు విపరీత నష్టము సంభవించినది. అటువంటి హరిజనులు యీ అప్పులు తీర్చలేని పరిస్థితులలో ఉన్నారు. వాళ్ళ కతు చేబదాళ్ళు, యితర ఆస్తులు లేవుగనుక, యీ అప్పులు ప్రభుత్వము write off చేస్తే వాళ్ళకు సహాయము చేసినట్లు అవుతుంది. కాబట్టి యీ అప్పులను write off చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Land Reformsను ప్రవేశపెట్టుతున్నామని ప్రభుత్వము ఎంతో ఘనముగా చెప్పడములేదు, దాటికొరకు పేదవాళ్ళు ఎదురుచూస్తున్నారు. కాని అది

యింతవరకు బైటికిరాలేదు. అవి సాధ్యమైనంత త్వరలో ప్రవేశపెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ యన్. గోవిందరాజులు (వినుకొండ) : అధ్యక్ష మహాశయా! గ్రామాలలో ఉన్న భూముల విషయాలలో సాధారణముగ కొన్ని joint పట్టాలు ఉండడమువల్ల గ్రామదోగస్థులు పన్నులు వసూలు చేయడములో ఒక్కరి దగ్గరినుంచే వసూలు చేస్తున్నారు. కుటుంబాలలో జాయింటు పట్టాలు ఉండడం వల్ల పట్టాలు ఎవరి పేరుతో ఉన్నవో వాళ్ళు పన్నులు కట్టలేక చాలా యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ భూములను sub-division చేయించి పట్టాలు విడగొట్టవలసిన అవసరమున్నది.

ప్రభుత్వమువారు భూ సంస్కరణలు తీసుకుని వస్తామని ఎంతో కాలము నుంచి చెబుతున్నారు. ఆర్థిక సమానత్వము కొరకు ఎక్కువగా ఆహారము పండించటానికి, నిరుద్యోగ సమస్య పరిష్కరించటానికి ఈ సంస్కరణలు తెస్తామని అంటున్నారు. ఈ విషయము ప్రభుత్వము బైటపెట్టినప్పటినుంచి పెద్ద పెద్ద భూస్వాములు తమ యిష్టము వచ్చినట్లుగా తమ అనుయాయుల పేరట భూములు పంచుకొని రిజిష్టరు చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల ఏ కుటుంబములోనైన ఎక్కువ మందికి విభజించలేకపోయినట్లయితే చివరికి భార్య భర్తలే వుంటే వారు విడాకులు వ్రాసుకొని చెరిఒక నూరు ఎకరములు పంచుకుని చెరిఒక బంగళాలో ఉండి వేరుగా వున్నట్లు కనబడుస్తున్నారు. ఈ విధముగా చేయడము భూసంస్కరణల వల్ల తమయొక్క ఆస్థిని ప్రభుత్వము తీసుకుంటారని భయపడి ముందుగానే ఈ పని చేస్తున్నారు. భూ సంస్కరణలు తమకు వర్తించకుండా యీలాంటి లాలూచీ వ్యవహారాలు చేస్తున్నారు. ఇది అంతా భూ సంస్కరణల విధానమునకు విరుద్ధముగా ఉన్నది. తెలంగాణానుంచి వచ్చిన శాసన సభ్యుల ధోరణి చూస్తే ఈ సంస్కరణలు ప్రభుత్వము అమలులోనికి తీసుకుని రాలేకపోయినట్లుగా కన్పిస్తున్నది. ఆంధ్ర ప్రాంతములో భూ సంస్కరణలను ప్రభుత్వము ప్రవేశ పెట్టుతామని అంటున్నారు గనుక అవి త్వరలో తెచ్చి ఎక్కువగా వున్న భూస్వాముల భూములను కనీసము 50% అయినా సరే యీ సంస్కరణ విధానము ద్వారా సంపాదించి ఆ విధముగ అన్యాక్రాంతము చేసినవారు దిగజారి పోయేటట్లు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత గ్రామోద్యోగస్థుల విషయములో ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత వారికి బాధ్యతలు పెరిగినవి. Planning Department ఏర్పడిన తరువాత అధికారులు ఎక్కువైనారు. ఇరివరకటికంటే వారు ఎక్కువ లెక్కలు తయారు చేయవలసి వచ్చింది. వారు చెప్పేది ఏమిటంటే వారికి బాధ్యతలు యెక్కువ అయినవని వారికి యిచ్చే జీతాలు ప్రభుత్వోద్యోగస్థుల

మా మూళ్ళకే చాలడము లేదని, ఆ కారణము చేత వాళ్ళకు జీతాలు పెంచమని కోరుతున్నారు. వారు నిజముగ యిబ్బందులు పడుతున్నమాట నిజమే. ప్రభుత్వము వారియొక్క బాధ్యతలు పెంచినప్పుడు, వారికి యిచ్చేజీతాలు కూడ పెంచవలసిన అగత్యము ఉన్నది. ఇది ధర్మము కూడ. అందువల్ల ప్రభుత్వమువారు, రాజకీయ పక్షాలవారు అందరుకూడ గ్రామోద్యోగస్థులు ప్రభుత్వ పరిపాలనకు పునాదిగా ఉన్నారన్నసంగతి గుర్తించాలి. ప్రభుత్వమువారు, రాజకీయ పక్షములవారు, ఈ గ్రామోద్యోగస్థులు ఏర్పాటు చేసుకున్న రాష్ట్రసంఘముతో తప్పకుండ సంప్రదించి, వారికి ఏదైనా relief యివ్వాలని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. పైగా, "యితర రాష్ట్రములలో కూడ గ్రామోద్యోగస్థులకు జీతాలు పెంచారు. మాకుమాత్రము ఎందుకు పెంచకూడదు." అని అడుగుతున్నారు. కాబట్టి యీ సమస్యాపరిష్కారమునకు సంప్రదింపులు చాలా అవసరముగ కనబడుతున్నవి. ఆ విధముగ సంప్రదించి, వారికి ఏదైనా కొంతవరకైనా వారి కోరికలను పరిష్కారము చేయకపోతే ప్రతిపక్షమువారికి ఎక్కువ అవకాశము కలుగజేసిన భారమవుతామని ప్రభుత్వమువారు గుర్తించవలసిన అవసరము ఏర్పడుతున్నది.

శ్రీ కె. వెంకటరావు : ఏమీ భయములేదు. ఈ మాత్రంతో ప్రతిపక్షము బలపడి, పెద్దదైతే, ప్రభుత్వ పక్షమువారుకూడ సంతోషిస్తారు ఆ విధముగ ప్రతిపక్షమువారి సంఖ్య ఎక్కువచేయాలని ఎవరికైనా అభిప్రాయము కలిగి ఉన్నట్లైతే వెళ్ళదలచినవారు అందులోనికి వెళ్ళవచ్చు.

శ్రీ యన్. గోవిందరాజులు : తప్పకుండ అవుతుందని నా ఉద్దేశ్యము.

శ్రీ కె. వెంకటరావు : వెళ్ళవలసినదనే నా కోరిక.

శ్రీ యన్. గోవిందరాజులు : గ్రామోద్యోగస్థులను సంప్రదించకపోతే అవనే జరుగుతుందని నా అభిప్రాయము.

శ్రీ కె. వెంకటరావు : ఆ విధముగ చేయించవలసిందనే నా కోరిక కూడా. ప్రతిపక్షములోనికి వెళ్ళుతామని బెదిరించేవారిని కౌగలించుకుని అట్టే పెట్టుకున్నప్పటికినీ, ప్రభుత్వపక్షములో ఉండరు.

శ్రీ యన్. గోవిందరాజులు : కళా వెంకటరావుగారికి యుగంధరులు అని పేరుఉన్నది. పెద్దఅనుభవముఉన్న మంత్రి. వారికి తెలియనివిషయము ఏదీలేదు. వారికి మేము చెప్పదగినంతటి వారము కాదాయె.

శ్రీ కె. వెంకటరావు : అంతఎక్కువగా తెలిసినవారితోటి గౌరవసభ్యులు మాట్లాడడములోకూడా, మాము ప్రభుత్వపక్ష సభ్యులనేది మరిచిపోక, [illegible]

పాలనా సౌలభ్యము దృష్ట్యా, కొంతవరకు ఆలోచించి జాగ్రత్తగా మాట్లాడితే మంచిదని గుర్తించవలసిందిగా అధ్యక్షులవారిద్వారా గౌ॥ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ యన్. గోవిందరాజులు : పూర్వపు తంత్రాలకు, యిప్పటితంత్రాలకు చాలా మార్పువచ్చిందిగనుక, నేను యీ సలహాయిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : అందువల్ల గ్రామోద్యోగస్థులకు యిస్తున్నజీతాలు సప్లయిలకు యిచ్చివేస్తున్నారు గనుక, జీతాలు ఎక్కువ చేయాలని గౌ॥ సభ్యుని మొట్టమొదటి argument గా ఉన్నది. వారుచెప్పింది మరచిపోయారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రభుత్వపక్ష సభ్యులు కనుక ఎట్లామాట్లాడాలో ఆలోచించి జాగ్రత్తగా మాట్లాడమని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ యన్. గోవిందరాజులు : అందుకనే ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈవిషయము, నేను Speaker గా చెబుతున్నాను. నాకేమి సంబంధము లేదనుకోండి.

శ్రీ యన్. గోవిందరాజులు : దేశములో ప్లానింగు వచ్చిన తరువాత తాలూకా ఆఫీసులలో పనులు ఎక్కువ అయినవి. అయితే వాటిల్లో పూర్వమున్న స్టాఫే ఉన్నది. ఏదైనా అవసరమైన పనివిషయములో తాలూకా ఆఫీసుకుపోతే, ఆ కాగితాలు బైటికిరావు. అవసరమైతే, staff ను పెంచి, కాగితాలు త్వరలో బైటికి వచ్చేటట్లుగా చేయాలని మనవిచేస్తున్నాను. రైతులకు ఋణభారము ఎక్కువ అయినది. ప్రభుత్వము ఋణ నివారణ చట్టము ప్యాసుచేసి యున్నారు. ఆచట్టప్రకారము చాలామంది ప్రామిసోట్లు వ్రాసియిచ్చారు. ఇప్పటికి యింకా ఆ బాకీలు తీరలేదు. రైతులను ఋణవిముక్తులను చేయాలంటే, అవి ఏదోఒక విధముగ ప్రభుత్వమే పరిష్కారము చేయవలసిందిగా కోరుతూ, యింతటితో విరమిస్తున్నాను.

[Sri Chandra Obula Reddi rose in his Seat]

Mr. Speaker : I think he is an Independent member.

Sri K. Venkata Rao : He has given a statement depudiating that he is a communist. I have read it in Andhra Patrika.

Sri R. Narayana Reddi (Bhongir) : He is in our Block.

Sri B. Sreeramamurty : Even some of the Socialists are also behind the Communists here. That is the difficulty with the seating arrangemets.

మిస్టర్ స్పీకర్ : ఇక్కడ సభలో సభ్యులకు సీటులు ఏర్పాటుచేసే విషయములో చాలా జాగ్రత్తగాచూసే చేశాము. అందులో ఏమి సంబేహంలేదు. వారుఒక వేళ కమ్యూనిస్టులు కాకపోయినా కమ్యూనిస్టులలోఉండి అభిప్రాయాలు చెపుతూఉంటే, వారు ఇస్తూఉంటే నాకేమి అభేంతరం ? మీరు ఎవరు అడ్డంపడటం న్యాయంకాదు.

The Minister for Local Government(Sri K. Brahmananda Reddi:) Not that we object to the seating arrangement or object to his sitting there. We would like to be enlightened from the Hon. Member himself.

Sri R. Narayana Reddi: He is in the Communists and P.D.F Block.

మిస్టర్ స్పీకర్ : అదికూడా కాదు. ఒక బ్లాకులో Nationalists ను వేశాము. ఇంకొకబ్లాకులో Socialists ను వేశాము. ఐదవ బ్లాకులో కమ్యూనిస్టులను వేశాము. కమ్యూనిస్టుల వెనుక ఏ Block కు చెందనటువంటి Miscellaneous పార్టీల వారి నంతా వేశాము. అయిన miscellaneous అయినా కమ్యూనిస్టుపార్టీ అయినా మాకేమి సంబంధంలేదు. అది వారి యిష్టము, కమ్యూనిస్టు block అనిలేదు. 4 పార్టీలకు సంబంధించనటువంటి miscellaneous పార్టీలవారివంతా వెనుక వేశాము.

Sri K. Brahmananda Reddi: Not that we object. It would be better if you, Sir, and the House also is informed about the party affiliation of the Hon. Member in the House i.e. whether he remains as an Independent Member or whether he joined the Communist Block ?

Mr. Speaker: I have arranged his seat as an Independent Member behind the Communists.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, 'Behind the Communists' miscellaneous కాదు. Socialists ను కూడా వేయించారు. దయదేసి Socialist లందరు ఒక బ్లాకులో కూర్చునే అవకాశం కల్పించాలని మేము ప్రార్థిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : లేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : కమ్యూనిస్టుల వెనకాల 6 గురు Socialist లు కూర్చున్నారు. తరువాత తమరు ఆలోచిస్తే చాలు.

మిస్టర్ స్పీకర్ : Line వేయడంలో అట్లా వచ్చిందికాని, వేయాలని వేయలేదు. అంతమాత్రంచేత వారు కమ్యూనిస్టులు కారు.

Sri B. Sriramamurty: Sir, my submission is that all of us may be enabled to sit together and in one block.

Mr. Speaker : We have provided seats considering the accommodation available. అందువల్ల వాళ్లందరిని ఒకవైపు వేశాము. అయితే Independents అనేవారు వెనుక ఉన్నారు.

Sri B. Sreeramamurty : We are 18 in number and all of us are scattered in two different blocks. I request that you will kindly revise and allow us to remain in one and the same block.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Miscellaneous అంటే తెలుగులో 'అమాం బాపతు' అని అర్థము.

మిస్టర్ స్పీకర్ : ఏ ఒకరికి సంబంధంలేనివారు Independents.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అది Miscellaneous కాదు, Independents.

మిస్టర్ స్పీకర్ ! పార్టీ affiliation లేకుండా ఉన్నటువంటివారు స్వతంత్రులు, సర్వ స్వతంత్రులు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ మాట మీరన్నారు, మేము అంగీకరించాము. Miscellaneous account లో వేస్తే ఇందాక కళా వెంకటరావు గారు "Miscellaneous account నాకే అర్థంకాలేదు" అని అన్నారు. అలాగే మేము కూడా అర్థం కాకుండా పోతామేమో ! 'స్వతంత్రులు' అనండి, చాలు.

మిస్టర్ స్పీకర్ :. స్వతంత్రులే కాకుండా ఇంకొకరు A. P. పార్టీవారు వచ్చారు. ఇంకో S. C. F. వారు వచ్చారు. ఇట్లా ఈ నాలుగు పార్టీలకు చెందనటువంటివారి నందరిని అక్కడ వేశారు. Well recognised, well organised parties నాలుగుఉన్నాయి. Congress, Communist, Nationalist, Socialist. ఈ నాలుగు పార్టీలవారు పేర్లు, చీట్లు ఇస్తే తీసుకొంటున్నాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఓబులరెడ్డి గారు miscellaneous group కు చెందారని అనుకోవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : అని అనుకొంటూ,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Miscellaneous అని కాకుండా 'unattached to any party' అని అంటే బాగుంటుందని అనుకొంటూ,

మిస్టర్ స్పీకర్ : All right. నాకేమి objection లేదు. మిమ్మల్ని చాల గౌరవంగా చూడడమే నా ఉద్దేశ్యం. ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉన్నాయి. మీరందరు పెద్దవాళ్లు. ప్రజలవల్ల ఎన్నుకోబడ్డటువంటివాళ్లు. Recognise అయిన parties నాలుగు. వారి Leaders ఉన్నారు. వారు పేర్లు ఇస్తారు. I shall gladly call the others as unattached members.

ఒక గౌరవసభ్యుడు : అధ్యక్షా, Communist Party Deputy Leader గారు ఆ block Communist block అని identify చేస్తున్నారు. అది మీరు recognise చేస్తున్నారా ?

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : ఈ block అంతా కమ్యూనిస్టులదని అనలేదు కాని ఇక్కడ Communist, P. D. F. అనే పార్టీలు ఉన్నవని మిత్రులు తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : వారు పేరుఇచ్చారు. అందువలన నేను కమ్యూనిస్టు అనుకున్నాను. కాకుండా వారిపేరు పిలుస్తున్నాను. వారు వారి అభిప్రాయాలు ఏమిచెపుతారో అవి మనం విందాము.

సాంఘిక సంక్షేమ, కార్మిక శాఖామంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : అధ్యక్షా, House లో ఒక శాసనసభ్యుడు మాట్లాడుతూ ఉండేటప్పుడు, House లో ఉండేటటువంటి శాసనసభ్యులు ఆయన ఏ పార్టీకి చెందినవ్యక్తో తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో అడిగాము. ఆయనను చెప్పమనండి, ఏ పార్టీకి చెందుతారో ? కమ్యూనిస్టా ? ఇండిపెండెంటా ?

మిస్టర్ స్పీకర్ : మా list ప్రకారం Independent.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఎవరికైన ఏ పార్టీకి చెందారని తెలుసుకోవాలని ఉంటే ఆ పార్టీ Leader దగ్గరకుపోతే ఆ పార్టీసభ్యుల పేర్లన్ని కూడా తెలుసుకోవచ్చు. ఆ మాత్రం శ్రమచేస్తే సరిపోతుంది. ఇక్కడకువచ్చి ఏ పార్టీకి చెందినవారని అడగాల్సిన పనిలేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇక ఏ పార్టీ question లేదు. మా రిజిస్టర్ లో Independent అని ఉన్నది.

శ్రీ కె. సుబ్బారావు (హిందుపూరు-జనరల్) : 'Independent' అని దానికి అర్థం ఏమో.

మిస్టర్ స్పీకర్ : ఆ dictionary ఏదో మీరే చూసుకోండి.

Sri B. Sriramamurty: Sir, It is a reflection on the Hon. Member. You may kindly consider that.

శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్) : అధ్యక్షా, మీరు 4 పార్టీలన్నారు. ఆంధ్ర ప్రజాపార్టీతో నేను వచ్చాను. ఇక్కడ seat ఏర్పాటు చేసినారు. అది అయిదవపార్టీ అని గుర్తిస్తున్నారా ? లేదా ?

మిస్టర్ స్పీకర్ : గుర్తించలేదు. సాధారణంగా పార్టీ అంటే ఇద్దరో ముగ్గురో ఉంటారు. ఆ పార్టీకి మీరొక్కరే ఉన్నారు. సంతోషము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఒక member రెండు పార్టీలలో ఉండ వచ్చా ? కాంగ్రెసు పార్టీలోను, Nationalist పార్టీలోను ఒకే member ఉండ డానికి వీలు ఉన్నదా ?

మిస్టర్ స్పీకర్ : అట్లా ఎవరు ఇక్కడ లేరు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అప్పారావుగారు కాంగ్రెసుపార్టీలో సభ్యులు. P. C. C. Member, మీటింగులకు వెడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : అదంతా బైటసంగతి. ఇక్కడ అనవసరంగా తీసుకు రాకండి.

శ్రీ ఇ. చిన్నప్ప : అధ్యక్షా, అ symbol పైన వచ్చినపుడు, ఆ పార్టీ ticket allot చేసినపుడు Government ఒప్పుకొన్నప్పుడు ఎట్లా గుర్తించారో సెలవిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : మీ పార్టీకి మీరొక్కరే ఉన్నారు. ఎవరూ కాదనలేదు.

శ్రీ సి. ఓబులరెడ్డి (ప్రొద్దుటూర్) : అధ్యక్ష మహాశయా, Land Revenue Demand పైన, District Administration పైన మాట్లాడేటప్పుడు గ్రామోద్యోగులసమస్య ప్రభుత్వపక్షం విస్మరించడం జరిగింది. గ్రామోద్యోగులు మన పరిపాలన యంత్రంలో, ప్రభుత్వ వ్యవస్థకు మూలాధారమని, మూలస్థం భాలు అనే అభిప్రాయం నాకు కలిగి ఉన్నది. రెవిన్యూ మంత్రిగారి ఉపన్యా సంలోగాని, ప్రభుత్వసభ్యులయొక్క ఉపన్యాసాలలోగాని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యఎడల నిర్లక్ష్యభావంగా, నిరసనభావంగా మాట్లాడేటటువంటి పద్ధతి అవలంబించినారు. గ్రామోద్యోగస్థులు honorary members. వాళ్ళు part time workers అనే ఉద్దేశ్యంతో వాళ్ళజీతాలు ఎక్కువ చేయనవసరంలేదు. 23, 18 రూపాయల తక్కువజీతాలతోనే సరిచేసుకోగలరు అని, వాళ్లు గ్రామాలకు honorary ఉద్యోగస్థులు అనే గౌరవమైన బిరుదుఇచ్చి వాళ్ళ జీతాలను పెంచేదానికి ప్రభుత్వం తయారుగాకుండా ఉన్నది. ముఖ్యంగా ఈ ప్రజాస్వామిక యుగంలో అన్నిసంఘాలు, అన్ని ఉద్యమాలు తమకు ఎక్కువ జీతము కావాలి, standard of living పెంచుకోవాలి అని పోరాడేటటువంటి

సమయంలో గ్రామోద్యోగస్థులుకూడా మేల్కొని వారియొక్క సంఘాల ద్వారా ఇటీవల కొద్దికాలంనుంచే తమయొక్క జీతాలు ఎక్కువకావాలనే టటువంటి అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ వచ్చివారు.

గ్రామోద్యోగుల కోర్కెలను, అభిప్రాయాలను తిరస్కరించడంతోనే ప్రభుత్వం ప్రారంభిస్తున్నది. ఒక గౌ॥ సభ్యుడు చెప్పినట్లుగా పూర్వం యిన్ని రాజకీయ పార్టీలు, ఇన్ని ప్రజాఉద్యమాలు లేనప్పుడు, గ్రామాలలో సర్వాధికారిగా వుండి, ప్రజలయొక్క అదరాభిమానాలను చూరగొన్న వ్యక్తిగావుండి వారిచేత ఏదో తగు సహాయం చేయించుకొని సామాన్యమైన బ్రతుకు బ్రతుకే వారు. ఇప్పటి పరిస్థితులలో గ్రామాలలోని ప్రజలకు చైతన్యం కలిగినందువల్ల వైతేనేమి, ప్రజాఉద్యమాలయొక్క బలంవల్ల అయితేనేమి, గ్రామోద్యోగులకు ప్రజలు సక్రమంగా పలకడానికి వీలులేకుండాపోయింది. పైగా గ్రామోద్యోగులకు తక్కువ జీతాలు ఇస్తున్నందువల్ల వారు పెత్తనార్థం త్రొక్కడానికీ, ప్రజలనుంచి లంచాలు తీసుకోడానికి అవకాశం కల్పించినట్లు అవుతున్నది. కాని గ్రామోద్యోగస్థులకు పూర్వంకంటె బాధ్యతలు, పనిభారాలు చాలా ఎక్కువయినాయి. ఇప్పుడు భూములపైన సెస్సులు, betterment taxes, ఇతరత్రా అనేకవిధాలైన పన్నులు వేస్తున్నది ప్రభుత్వం.

డిపార్టుమెంటులు ఇదివరకుకంటె ఎక్కువ అయినాయి. ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించిన ఆఫీసరు, తమతమ హోదాలలో గ్రామానికి పోయినప్పుడు ముఖ్యంగా ఆ గ్రామోద్యోగులు హాజరుగా ఉండాలి. ఆ ఆఫీసరుతో వారు కలిసి మంచిచెడ్డా మాట్లాడవలసి వుంటుంది. కాబట్టి వారు part-time workers అనే సమస్యపోతుంది. వారు whole time workers. 365 రోజులూ తన గ్రామాన్నంటిపెట్టుకొనే ఉండాలి. ఒకవేళ, ఏదైనా పనిమీద గ్రామం నదలిపెట్టినట్లయితే తప్పనిసరిగా సెలవుపెట్టవలసి వుంటుంది. కాని సెలవు పెట్టకుండా గ్రామంవదలి వెళ్ళడానికి వీలులేదు. కాబట్టి వారు whole time workers గానే పరిగణించబడుతున్నారు. గ్రామోద్యోగులకు T. A. ల విషయంలోనూ, medical treatment విషయంలోనూ, education facilities మున్నగు కొన్ని వసతులు కల్పించామని మంత్రిగారు చెబుతున్నారు. కాని అవి యింతవరకూ అమలు జరుగకపోవడం విచారకరమైన విషయం. మన ప్రభుత్వం మనది లోటు బడ్జెట్ అనే నెపం చూపించి N.G.O. లకు, గ్రామోద్యోగస్థులకు జీతాలు పెంచుటలేదు.

మద్రాసు ప్రభుత్వంవారు, మైసూరు ప్రభుత్వంవారుకూడా, వారి లోటు బడ్జెటులో ఉన్నప్పటికీ గ్రామోద్యోగస్థులకు 6 రూపాయలు హెచ్చించి, వారి కోర్కెలకు అనువుగాచేశారు; ఇది చాలా సంతోషించవలసిన విషయం. ఆ విధంగా మన ప్రభుత్వంకూడా పూనుకొని చేస్తుందని నా అభిప్రాయం. గ్రామో

ద్యోగస్థుల సమస్యలను పరిశీలించడానికి ఒక కమిటీ వేయాలని మంత్రిగారు చెప్పారు. కమిటీలు వేయవలసిన అవసరం లేదు. ఈ విషయమై శ్రీ కళా వెంకటరావుగారి కంటె తెలిసిన వారెవ్వరూ ఈ సభలో లేరని నా అభిప్రాయం. కళా వెంకట్రావుగారు చాలా అనుభవజ్ఞులు. గ్రామోద్యోగుల సమస్యలలోనూ, రైత్వారీ సమస్యలలోనూ మంచి అనుభవం గలిగిన వెంకటరావుగారే "ఒక కమిటీని నియమించి దానిద్వారా సమస్యలను తెలుసుకొంటాము, ఆ తరువాత ఏదైనా పరిష్కారమార్గం ఆలోచిస్తాము" అని చెప్పడం సరైనదికాదు. కమిటీలో ఎవరిని వేసినా వెంకటరావుగారికంటె అనుభవం గలవారు ఉండరనే నా నమ్మకం.

గ్రామోద్యోగులు వారి సంఘాల ద్వారా కొన్ని తీర్మానాలను ప్రభుత్వానికి పంపించారు. అవి ప్రభుత్వాన్ని బెదిరించుటకు కాదు. "మాకు జీతాలు చాలడం లేదు. కాబట్టి హెచ్చించా"లని. హెచ్చించడం లేదు, కాబట్టి ఒక విజ్ఞప్తిరూపంగా ఒక నిరసన రూపంగా కొన్ని రాజీనామా పత్రాలు వారి Committee లకు పంపించారు. ప్రభుత్వమువారు దానిని సాకుగా తీసికొని వారిని బెదిరించటానికి పూనుకోవడం సబబు గాదు. వారు చేసినది ప్రభుత్వాన్ని బెదిరించుట కాదు. వారికి జీతాలు చాలకపోవడమువలన "మా జీతాలలో పెరుగుదల ఉండాలి. జీతాలు హెచ్చు చేస్తేనేగాని నీలులేదు" అని తండ్రి దగ్గర బిడ్డ ఏ మాదిరిగా అడుగుతాడో, అట్లా అడిగారు. కాని ప్రభుత్వాన్ని బెదిరించడం కాదు అది బెదిరింపుగా భావించడం అనేది సరైన దృక్పథం కాదు.

గ్రామోద్యోగస్థులను గౌరవోద్యోగస్థులు అనడానికి వీలులేదు. నేను కొన్నాళ్ళు Village Magistrate గా పని చేశాను. గ్రామోద్యోగుల స్థితినాకు తెలుసు. జమా బందీ time లో గ్రామోద్యోగులను Deputy Collectors గాని వారి బంట్రోతులు గాని పేరులతో పిలవడం ఆచారం లేదు. ఏదో పల్లె అని పిలుస్తారు. అంటే ఏదో జడ పదార్థాన్ని పిలిచినట్లుగా ఉన్నది. జమాబందీ time లో వారు చాలా అవస్థ పడుతున్నారు. వారిని గౌరవ ఉద్యోగులు అనే పదంతో చెప్పడానికి వీలులేదు. వారికి తాలూకాఫీసులలో సరైన seating లేదు. నేలపైన కూర్చొని లెక్కలు తయారు చేసుకోవలసి వుంటుంది. కాబట్టి వారు Honarary Members కారు. జీతాలకు పని చేసే ఉద్యోగులే. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వమువారు సానుభూతితో ఆలోచించి వారికి జీతాలు తప్పని సరిగా హెచ్చు చేయాలని నా అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాను.

"వంశపారంపర్య హక్కు వదలుకున్నట్లయితే జీతాలు పెంచుతాము. వంశపారంపర్య హక్కు కావాలా? జీతాలు కావాలా? ఈ రెండింటిలో ఏదో ఒకటి తేల్చుకోండి" అన్నారు. దీనితో వారిని ఇరుకులో పెట్టినారు. వంశపారంపర్య హక్కు అనే విషయం ఇప్పుడు రావలసిన సమస్యగాదు.

"మేము చేసే పనికి తగిన ఫలితం లభించడం లేదు.,, అని వారు అడుగుతూ పుంటే "వంశపారంపర్య హక్కు వదలుకొని తరువాత రండి. జీతం విషయం తరువాత చూస్తాము." అని వారిని బెదరించడం సరైన పద్ధతి కాదు.

గ్రామోద్యోగుల రాజీనామాలను అంగీకరించమని కలెక్టరులకు ఉత్తరువులు పోయినట్లు వినికిడి. కాని వారిరాజీనామాలను అంగీకరించి క్రొత్త వారిని వేయడంవల్ల ప్రభుత్వం, ప్రభుత్వయంత్రాంగం బలహీనపడుతుంది. అంతేకాక, ఆవిధంగాచేసినందువల్ల ప్రభుత్వం ఫలితం అనుభవిస్తుందని చెప్పడానికి నేను పూనుకుంటున్నాను. ఇతర గ్రామస్తుడు ఒక గ్రామంపోయి పన్నులు వసూలుచేయడమనేది సామాన్యమైన విషయం కాదు. ఇది మామూలు గుమస్తాపనివంటిది కాదు. మొదటినుంచీ ఆ గ్రామంలో నేఉంటూ ఆ గ్రామంలో ఉండేరైతులతో, ఇతరప్రజలతో సంబంధ బాంధవ్యాలు కలిగినవారు మాత్రమే పన్నులు వసూలుచేయుటలో ఆ ప్రజలను అసంతృప్తి పరచకుండా, బాధించకుండా చాకచక్యంతో వసూలు చేయగలరు. తహశీల్దారుగాని, Revenue Ispector గాని, Deputy Collector గాని గ్రామాలకు పోయినప్పుడు రైతులను అభిమానంతోపిలిచి వసూలు చేసేపద్ధతి ఎప్పుడులేదు. పోలీసుబందోబస్తుతోను, జప్తులద్వారానూ బెదిరించిమాత్రమే వసూలు చేయగల్గుతున్నారు. కాని గ్రామోద్యోగి ఆ గ్రామప్రజలతో సన్నిహితసంబంధం కలిగి ఉంటాడు. కాబట్టి ఆ ప్రజలను ఒప్పించి మెప్పించి నేర్పుగా వసూలుచేయగల్గుతాడు అందువల్ల ఇతరులనెవరినైనా వేస్తే ప్రజలలో అసంతృప్తి ఎక్కువయి పన్నులు వసూలవడం కష్టం. క్రొత్తవారిని వేసినట్లయితే, పన్నులు వసూలుచేయడానికి ప్రజలపై దౌర్జన్యాలు చేయవలసిఉంటుంది. దానివల్ల అనేక ప్రమాదాలు కూడా ఉంటాయని గుర్తించాలని కోరుతున్నాను. గ్రామోద్యోగులకు బాధ్యతలుఎక్కువ. వారు ప్రజలకు, ప్రభుత్వానికిమధ్య మూలస్థంభాలుగా ఉంటున్నారు. వారిని ప్రభుత్వం అలక్ష్యంచేసి, నిరాదరణగా చూడడం సరైనదికాదు. సానుభూతితో పరిశీలించి, కనీసం 6 రూ॥ లు అయినా హెచ్చించాలని కళా వెంకటరావుగారిని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : ముందర పన్నులు వసూలుచేయమనండి; తరువాత చూస్తాము.

శ్రీ పి. నరసింగరావు : మంత్రులు సభలోకూర్చొని శాసనసభా కార్యక్రమానికి సంబంధించని files ను dispose చేస్తున్నారు. ఇది మనశాసన సభా రూల్సుకు విరుద్ధమని నేను అనుకొంటున్నాను. మీరు తగిన రూలింగు యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వారు ఎవరినీ disturb చేయకుండా, ఎవరితోనూ మాట్లాడకుండా కాగితాలు చూసుకుంటుంటే మనకేమినష్టం ? ఇది మనశాసన సభా కార్యక్రమానికి ఆటంకంకలగదనుకొంటాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : ఇతర సభ్యులకు కూడా అట్టి అధికారం ఉంటుందా ? మేము మాపార్టీ work ఏదైనా తీసుకువచ్చి చూసుకుంటాము

మిస్టర్ స్పీకర్ : అది పార్టీకాదు. ప్రభుత్వ పరిపాలన సాగాలి. 3,20,00,000 జనాభాను పాలించే వ్యవహారం. అందువల్ల ఏవైనా కాగితాలమీద మంత్రులు దస్కతు పెట్టుకొంటుంటే ఆక్షేపణ ఎందుకు ? ఇందులో ఏమీ తప్పులేదనుకుంటాను. ఇతరసభ్యులుకూడా చేసుకుంటామంటే—కాంగ్రెసు పార్టివారి కాగితాలు, కమ్యూనిస్టు కాగితాలు, సోషలిస్టు కాగితాలువస్తే నేను object చేయవలసిఉంటుంది. Administration కు సంబంధించిన కాగితాలు, ఎవరినీ disturb చేయకుండా దస్కతులు పెట్టుకుంటే మనకు నష్టం ఏమిటి ? అసలు అట్లాజరగడం మంచిదే ; orders త్వరగాపోతాయి.

శ్రీ పి. నరసింగరావు : శాసనసభలో జరిగే కార్యక్రమానికి సంబంధం లేని కాగితాలను చూడడం మన సభా రూల్సుకు విరుద్ధమని నేను అనుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : నాకేదైనా specific గా Ruling కనిపిస్తేతప్ప "At present I am not inclined to object it." వారు మనలనందరినీ disturb చేస్తూ, బంట్రోతులనూ, గుమాస్తాలనూ, P. A., లనుపిలిచి - చేస్తూంటే మనం object చేయవచ్చు. కాని వారు కాగితాలు చూసుకుంటుంటే మనకు ఏమి నష్టం ? We are all interested in administration. Administration బాగా నడువకూడదనేవారు ఎవరూలేరు.

Sri K. Brahmananda Reddi : To help the discussion, and to give more information to the Hon. Members, Sir.

మిస్టర్ స్పీకర్ : మంచిదే.

* శ్రీ పి. నరసింహాప్పారావు : అధ్యక్షా, మన Revenue మంత్రిగారు తీసుకవచ్చిన demand ను నేను బలపరుస్తూ కొన్ని సూచనలు మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. భూమి శిస్తులో తేడాలుగురించి ముందు మనవి చేస్తాను. పాతగంజాంలో శ్రీకాకుళం జిల్లాలో కొంత భాగం, వైజాగ్ డిస్ట్రిక్టులో కొంతభాగం ఉండేవి. శ్రీకాకుళం తాలూకా, నరసన్నపేట తాలూకా, టెక్కలి తాలూకా, సోంపేట తాలూకా, ఇచ్ఛాపురం తాలూకా, పాతపట్నం తాలూకా ఈ ఆరుతాలూకాలు కూడా పాతగంజాంలో వుండేవి.

ఇవన్నీ లోగడ సర్వే సెటిల్ మెంటు చేయబడ్డవి. British వారు వచ్చినపుడు వీటికి district వారీగా survey settlement చేశారు. అప్పటి settlement ప్రకారంగా ఈ జిల్లాలలో శిస్తులు వుండేవి. తరువాత నాగావళి ఆనకట్ట కట్టిన తరువాత మళ్ళీ resettlement చేశారు. ఈ resettlement చేయడమైన తరువాత యిప్పుడు ఎకరాకు 15, 16 రూ॥ల వరకు శిస్తులు ఉన్నవి. ఒక్కటే కాలువ భూమి ఒక్కటేతరం భూమి అయినా యిందులో ఎంతో తేడాలు ఉన్నవి. పై చెప్పిన తాలూకాలవాళ్ళు 8, 9 రూ॥లు రేటున కడుతున్నారు. దానికీ, దీనికీ సగానికి సగం తేడా కనిపిస్తున్నది. అటుపైపు భాగం శ్రీకాకుళం. యిటు వైపు భూమి పాలకొండ తాలూకా. పాలకొండ తాలూకాలో ఉన్న భాగములో ఎకరానికి 16 రూ॥ల చొప్పున శిస్తు వున్నది. ఇవతల శ్రీకాకుళంలో వున్న భాగంలో 8 రూ॥లు ఉన్నది. దానిని మొత్తం resettlement చేసినట్లయితే Government కు సుమారు 10, 12 లక్షల రూ॥ల వరకు రాబడి వుంటుంది. అటువంటి దానిని విడిచిపెట్టేస్తున్నారు.

బొబ్బిలి ఎస్టేట్‌లో యిదివరకు ఎప్పుడో శిస్తులు వేశారు. బొబ్బిలి ఎస్టేటు యింకా survey settlement కాలేదు. Settlement కాలేదుగాని, ఉజ్జాయింపుగా గరిసెకు యిన్ని ఎకరాలు, ఎకరాకు యింతఅని చెప్పి శిస్తులు వేశారు. ఆ శిస్తులప్రకారం ఎకరాకు 25 రూ॥ల వరకు ఉన్నది. ప్రభుత్వంవారు వేసే cess లో survesy settlement కాకపోవడంవల్ల వాటన్నింటికి శిస్తులు రెట్టింపుఅవుతున్నవి. ప్రక్కనుండే Government రైతులు 12 నుండి 16 రూ.ల వరకు కడుతుంటే Estate రైతులు 25 నుండి 35 రూ.ల వరకు కట్టుకోవలసివస్తున్నది. పోనీ survey, settlement చేసేవరకు కూడా ఈలోపల యివన్ని వేయకుండా వుంటే బాగుంటుంది. అందువల్ల రైతులు డబ్బులేక చాలా బాధపడవలసివస్తున్నది. "ఇవి పోతే మేము బాగుపడతాం" అని Estate రైతులు అనుకుంటున్నారు. ఆ భూములలో survey, settlement యింతవరకు కాలేదు. పూర్వం ఎవాడో విధించిన శిస్తుల ప్రకారం, గరిసెకు 8 ఎకరాలు అని ఉండేది. కాని ఈవాడు గరిసెకు 8 ఎకరాలు అన్నా, రెండెకరాలే కనబడుతున్నది. 2 ఎకరాలంటె 60 రూ. ల శిస్తు అన్నమాట. ఒక ఎకరానికి 30 రూ. ల చొప్పున శిస్తులు కడుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం వేసే surcharge లు వాటికి కూడా వేస్తే ఎకరాకు 30రూ.లు కట్టుకోవాలన్నమాట. ఆ ప్రక్కనున్న రైతులు ఆవిధంగా అనుభవిస్తుండి, ఈ ప్రక్కనున్న రైతు స్థితి యీవిధంగా ఉండడం యేమీ బాగుండలేదు. ఎస్టేటు భూములలో రెండు వంటల మీద కూడా పన్నులు వేస్తున్నారు. అవి రైతాంగం యొక్క సంక్షేమమునకై ఆపుదేయవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక భూ సంస్కరణలు ఉన్నవి. ఈ భూసంస్కరణలు ఎప్పుడు వస్తాయా అని ప్రజానీకమంతా ఎదురుజూస్తున్నది. అయితే యిది ఏ విధానం ద్వారా చేయడం; ఎంత లాభం మీద చేయడం అనేది జాగ్రత్తగా ఆలోచించవలెను. "గరిసెకు 500 రూ. ల ధర ఉంది, ఎకరాకు ఈ పంటకు యింత ధర ఉంద"ని ఆ ధరలను నికరం జేసి, వాటిని ఒక అదుపులోకి తీసుకొచ్చి ఈ భూసంస్కరణలు తీసుకరావాలని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఒకవేళ చేసినా 3, 4 వేల రూ. ల పరిమితిచేస్తారు. 2 ఎకరాల చెరకు వేసినట్లయితే 4 వేల రూ. ల పంట వస్తుంది. ఈ ప్రకారంగా 4 వేల రూ. ల మీద వేస్తారు. ఎన్ని ఎకరాల మీద వేస్తారు? పల్లపు భూమిలో Sugar factory దగ్గరగా 8 ఎకరాలలో వేసుకుంటే ఖర్చులు పోను ఎకరాకు 15 వందల రు॥ వరకు రైతుకు వస్తుంది. 20 ఎకరాలు అయినట్లయితే లక్ష రూ॥ల వరకు పంటమీద ఆదాయం తీసుకరావడానికి అవకాశముంది. అందువల్ల ధరను పరిమితిచేయాలి.

శ్రీ కె. వెంకటరావు :- అందువల్లనే ఊరికి దగ్గరగా Sugar Factory పెట్టించుకొంటున్నారు.

శ్రీ పి. నరశింహప్పారావు :- రైతు బాగుపడడానికి కావలసిన సదుపాయాలు అవేగదా! ధాన్యంకు ఇదివరకు ఏ రేటు ఉంది? అప్పుడు బస్తా 6 రూ॥ వరకు ఉంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- భూ సంస్కరణలు పెట్టరనే ధైర్యంతో పెట్టమన్నారేమో!

శ్రీ కె. వెంకటరావు :- ఆయనకు నా మీద ఆ కళాభావం ఉంది. నా పేరుతో ఆయనకొక సినీమాహాలు ఉంది. భూమి లేకపోయిన ఫర్వాలేదు.

శ్రీ పి. నరశింహప్పారావు :- నా పేరుతో నాకు "కళా మందిరం" అనే సినీమా హాలు ఉంది. భూములు ఉంటాయి. లేకపోతాయనే బాధ లేదు. ఉన్నంతవరకే వస్తాయి. అందువల్ల ముందు rate fix చేయవలసిందని కోరుతున్నాను.

ఇక ఇనాముల్ రద్దు విధానం నుట్టుకు చాలా అన్యాయమని అంటున్నాను. ఇందులో ప్రతివారిని జమీందార్ల క్రింద కట్టగూడదు. నేను కొంత కాలం తమతో Committee లలో తిరిగాను. అందులో ఎంతో మంది గుడ్డివాళ్ళు ఉన్నారు. Widows ఉన్నారు. కాళ్ళు లేనివారు ఉన్నారు. 10 ఎకరాల కంటే తక్కువ ఉన్నవాళ్ళున్నారు. వారికి ఆ కాస్తే జీవనాధారంగా ఉన్నది. వాళ్ళు తిండిలేక మలమల మాడిపోతున్నారు. అటువంటి వారిని దయతో ఒక చూపు చూడండి. మేము వద్దనం. ముఖ్యంగా ఈ ఇనాందారులకు

జీవనాధారమేమీ సరిగాలేదు. ఇటువంటివాళ్ళు అగ్రహారాలలో చాలామంది ఉన్నారు. వాళ్ళకు పుట్టెడుధాన్యం కూడా లేదు. ఉసూరుమని గోలపెడు తున్నారు. Government వారితో పూర్తిగా సహకరించి, రేపు తేబోయే Bill లో చిన్న ఇనాందార్లకు ఇంతభూమని, యింత rate అని పెట్టండి. వారికి దిక్కు ఎవరూ లేరు. ప్రతిసంవత్సరం, compensation క్రింద ఒక bond రూపంగా యివ్వండి. అప్పుడే వాళ్ళకు ఒక ఆధారమంటూ ఏర్పడుతుంది.

ఇక ఈ Minor Irrigation Schemes ను ఏదో ఒక department కు అప్పగించవలసి యుంది. ఇప్పుడు జమీందారీ villages లో కాలువలున్నవి Tanks వున్నవి. ఈ జమీందారీ villages లోనివాళ్లు "మా కాలువ మరమ్మతు చేయాలి. మా చెరువులు మరమ్మతు చేయా"లని తహశీల్ దారు దగ్గరకువెళి, అడిగితే, అది మాదికాదు P. W. D. దగ్గరకు వెళ్ళండని అంటారు. ఆయన P. W. D. కి వెడితే అది మాదికాదు, Special division ఉంది అక్కడకు వెళ్ళండి అంటారు. ఈ విధంగా వాళ్ళు తిరగడమే సరిపోతున్నది, గాని వాళ్ళ పనులు పూర్తికావడంలేదు. కనుక ప్రభుత్వంవారు నిశ్చయంగా దానిని ఒక department కు కలిపితే రైతులు మా పనులు ఫలానా department లో వున్నవిగదా అనుకుంటారు. అడగడానికి కూడా అవకాశం ఉంటుంది.

ఇక ఈ tenancy bill ఒకటి పెట్టారు. ఇది పాస్ అయినది.

శ్రీ కె. వెంకటరావు : ఇది అంటే ఏమిటి? అదంతా మనదే. House లోనే pass అయినది.

శ్రీ పి. నరశింహప్పారావు : అవును, మనదేలేండి. ఈ Bill పెట్టిన తరువాతకూడా చాలా తాలూకాలలో settlement కాలేదు. Files మాత్రం వందలకొలది పెరిగిపోతున్నాయి. ఇందుకు ఒక time అంటూ పెట్టినట్లయితే చాలా బాగుంటుంది. ఎందువల్లనంటే రైతుకు దున్నుకోవలసిన సమయం వచ్చేసింది. ఇంతకాలంలో అవి dispose చేయాలని ప్రభుత్వం ఒక circular issue చేస్తేనేగాని, అవి పూర్తికావు. అందువల్ల మంత్రిగారు దీనినిగురించి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : Section 13 క్రింద భూమిమీద రైతుహక్కో, జమీందారు హక్కో తెలిసికొనేందుకు June 15 లోపుగా వున్న applications అన్నీ పూర్తిచేయాలని యిదివరకే instructions వెళ్ళినవి. ఏఏజిల్లాలలో కలెక్టరు పని త్వరలో పూర్తిచేయలేక కాకు extra staff తహశీల్దార్లుగాని, Deputy లుగాని, L. D. C. లుగాని కావాలని కోరినారో, వారందరికి extra staff sanction చేశాం. Progress report ప్రస్తుతం నాదగ్గర లేదు. అందుచేత దాన్నిగురించి తరువాత చెబుతాను.

శ్రీ పి. నరశింహప్పారావు : ఈ Tenancy Bill లో యినాంరైతుల విషయంకూడా తీసుకవచ్చి ఆ petitions కూడా తహశిల్‌దారుదగ్గర పెడుతున్నారు. దానికి యేమిసంబంధం లేని Bill అది. Tenancy Act కున్ను Inam Act కున్న సంబంధంలేదు. ఈ Tenancy Act కు సంబంధంలేకపోయినా pleaders అంతా యినాంరైతు తాలూకు అప్పులన్నీ చక్కబరుస్తామని తహశిల్‌దారు దగ్గరికి వెళ్ళి ఆ petitions కూడా తీసుకుంటున్నారు. దానికీ, దీనికీ సంబంధం లేనేలేదు. ఇవి కావాలంటే R. D. O. దగ్గర పెట్టుకోవాలి. వాటిని తహశిల్దార్ accept చేయకూడదు. కాని చాలామంది తహశిల్దార్లు notices చేసినవి చాలావున్నవి. అలాచేయకుండా చూడవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, నూటికి 68.2 మంది వ్యవసాయము మీద ఆధారపడుతున్న మన రాష్ట్రంలో మొత్తముమీద యీ రంగములో మనము సాధించిన అభివృద్ధి ఆంధ్ర జాతీయజీవనంలో ప్రతిబింబిస్తుందని చెప్పక తప్పదు. ఐతే భూ సంస్కరణలను ప్రవేశపెట్టుటలో ప్రభుత్వం చాలా జాగు చేసినది. ఈ విషయంలో ప్రతిపక్ష సభ్యులమైన మేమే కాకుండా కాంగ్రెసు పక్షములోని అగ్రనాయకులు చేసిన విమర్శలు కూడా ఉన్నాయి. ప్రధాన మంత్రి యీమధ్య విమర్శచేస్తూ రాష్ట్రములలోఉన్న ప్రభుత్వాలు యీ సమస్యలో చాలా మెలుకువగా ఉండాలని తెలియచేశారు. కాంగ్రెసు ఎకనామిక్ రెవ్యూలో కూడా ఒక వ్యాసం ప్రకటించడం జరిగింది. ముఖ్యంగా ఆంధ్ర ప్రభుత్వం యీ భూ సంస్కరణలను చేయలేకపోయినదని విమర్శచేసి ఉన్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలు చాలా కాలంనుంచీ భూదానోద్యమం భూ సమస్యను పరిష్కరిస్తుందని చూస్తూ కూర్చొన్నాయి. కాని మన ఆంధ్రరాష్ట్రంలో భూ సమస్యను భూదానోద్యమం పరిష్కారం చేయలేదని స్పష్టమయిపోయినది. ఈ సమస్యను మనము ఇప్పుడు ఎదుర్కొనక తప్పదు. ఈ సమస్య విషయంలో పదే పదే విభిన్నమైన ప్రకటనలు చేయడం జరుగుతున్నది. వచ్చే సంవత్సరం మార్చి మాసంవరకూ భూ సంస్కరణలు ప్రవేశపెట్టమని ఒకప్పుడు సంజీవరెడ్డిగారు చెప్పియున్నారు. కళావెంకటరావుగారు జూన్ నెలలోనే ప్రవేశపెడతామని చెప్పారు. జూన్ దాటిపోయింది. ఇంకొకమాసం ముందుకు వచ్చాము.

శ్రీ కె. వెంకటరావు : నాయెదురుగుండా వారు అలా చెప్పడం న్యాయంకాదు. జూలై నెలాఖరుకు సంస్కరణలను గురించి నేను తయారవుతానని చెప్పాను. తయారయ్యాను. సిద్ధంగాఉన్నది నాదగ్గర. దానిని పార్టీ పాస్‌చేయాలి. హౌస్‌పాస్ చేయాలి. అంతేనేకాని ఎక్కడా పేపర్లలో లేనిది నామీద చెప్పడం న్యాయంకాదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : నాకు తెలిసినంతవరకు పేపర్లలో ఉన్న విషయం చెప్పాను. ఆ పేపర్లు మాత్రం ప్రస్తుతం తీసుకొనిరాలేని కారణంచేత అట్టే గట్టిగా దీనిని గురించి మాట్లాడలేను. ఏమైనప్పటికీ మంత్రిగారు చెప్పిన దానిని నేను ఆధారంగా తీసుకోడానికి సిద్ధంగాఉన్నాను. ఐతే వారికి ఒక విషయం స్పష్టంగా తెలియపర్చగలను. కాంగ్రెసు పార్టీ తాలూకు అధికార పూర్వకమైన పత్రిక ఎకానామిక్ రెవ్యూలో యీ విషయం స్పష్టంగా వ్రాసి నారు. దానిని ఆధారముగా నేను తీసుకొని వారికి నా అభిప్రాయమును మనవి చేస్తున్నాను. ఐతే యీరోజున మనముచిన్నది ఒక మెమోరాండంను మాత్రము మంత్రిగారు తయారుచేస్తున్నారని, వారు తయారుచేస్తున్న మెమోరాండంలో ఏమిఉన్నదో ఎవరికి తెలుసు? ఏ పుట్టలో ఏ పాము ఉంటుందో తెలియదు. ఇది వరలో ఎన్నో కమిటీలు వేశారు. సుబ్బారావుగారి కమిటీని ఏర్పాటుచేశారు. భూ సంస్కరణలను ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం పరిటి ప్పలు పడుతున్నది. ఏ పిల్లపుట్టకలదో, మొగపిల్లవాడో, ఆడపిల్లో అని అందరమూ చూస్తూ కూర్చొ న్నాము. ఆఖరికది still born child ఐనది. ఇది ప్రస్తుతస్థితి. కళావారు నిద్దరలో కూడా సంస్కరణలు గురించి ఆలోచిస్తూన్నారని నిన్న సంజీవరెడ్డి గారు చెప్పారు. అది నిద్రయో కలయో వైష్ణవ మాయయో తెలియడంలేదు.

శ్రీ కె. వెంకటరావు : ఐతే ప్రశ్నలోమన్నీ, హిరణ్యకశిపుడ్ని దీనిలోనికి తీసుకొనిరావద్దు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : 5ఎకరములలోపున ఉన్న భూ కమతాలు 66.7 శాతముఉంటే వాటి విస్తీర్ణము 18.2 శాతము ఎకరాలు మాత్రమే. అలాగే 30 ఎకరములకు పైబడిన విస్తీర్ణం గల కమతాలు 2.7 శాతము ఉంటే వాటి విస్తీర్ణము 32 శాతము ఉన్నది. దేశంలోని జనాభాలో నూటికి ఏ 10 మంది పిడికిటిలోనో భూ సంపద ఇమిడిఉన్నది., తక్కిన 90 మంది యీ పదిమంది యొక్క పాదాలక్రింద బానిసలుగా బ్రతుకవలసివస్తున్నది. ఉన్న ప్రమాదమిది. భూ సంస్కరణలను తీసుకొనిరావాలి. ఈ విషయంలో ప్రభుత్వం చాలా విప రీతమైన జాగుచేస్తూవచ్చినది. పేదలను తమపక్షానికి త్రిప్పుకోటానికి మాత్రమే యీ ప్రభుత్వం భూ సంస్కరణలను చేస్తామని చెబుతున్నదేకాని వేరుకాదు. భూ సంస్కరణలను ప్రవేశపెడతామన్నది ఒక స్లోగన్‌గామాత్రమే. ఒక ఫేజ్‌గా మాత్రమే భావిస్తున్నారు. పబ్లిసిటీ అండ్ ఎవేజన్ నిమిత్తముకూడా చేస్తున్నారు. సంస్కరణ పేరుతో మీదఉన్న పెద్దలను జాగ్రత్తపడండి, దీపం ఉండగానే చక్క బెట్టుకోండి అని చెప్పడానికి యీ సంస్కరణల నివాదం ఉద్దేశింపబడినది. వాళ్ళకి యీవిధముగా హెచ్చరికచేయడంమాత్రమేఅవుతుంది. ఒక ఆదర్శమునుగురించి చెబుతున్నమాటలకు చేస్తున్నపనులకు చాలా తేడాకన్పిస్తున్నది. స్వంతభూముల

లేని వ్యవసాయ జనం ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వంతో సహకరించడం సాధ్యం కాదు. భూ సంస్కరణలను మనము ప్రవేశపెట్టాలి. ఏ విషయమైనా అడిగితే సంజీవరెడ్డిగారు ఒకేమాట చెబుతారు. "మొన్నమొన్ననే ఎన్నికలకు పోయాము. ప్రజలు మాకు ఓట్లుయిచ్చి మమ్మల్ని గెలిపించారు కనుక మీరు ఏమీ మాట్లాడ కండి" అని చెబుతారు. ఒక మిత్రుడు ఒకసారి ఇలా ప్రశ్న వేశాడట. "How do you account for your success" అని. ఆయన ఇలా సమాధానం చెప్పారట. "If I happen to go to the heaven, that will be the first question I put to God" భగవంతుడుకూడ నేను పొరపాటు చేశానేమోనని ఒప్పుకుంటాడేమో కాని యీ ప్రభుత్వం మాత్రం ఒప్పుకోదు. చాలమంది కాంగ్రెసువారు ఇచ్చటఉన్నారు కాబట్టి "To err is human" అనే రీతినికూడా తీసుకొనిరావచ్చు. ముఖ్యమంత్రిగారు యీ మధ్య ఒకచోట మాట్లాడుతూ ఒక విషయం తెలియపర్చారు. మాగ్జిమమ్ సీలింగు క్రింద ఒక కుటుంబాన్ని తీసు కొనిరావటానికి వీలులేదని వారు ప్రకటించారు. దానినికూడ కాంట్రడిక్ట్ చేస్తే నిజాన్ని నేను తెలుసుకొనగలను. ఈ రకంగా బయటఉన్న భూకామందులకు ఒక హెచ్చరిక జరుగుతున్నది. మీరు ఇప్పుడే చక్కబెట్టుకోండని. 1 : 3 నిష్ప త్తిలో కనిష్ట గరిష్ట పరిమితి కమతాలకుండాలని స్పష్టమైన అభిప్రాయము నా కున్నది. 5 గురు మనుష్యులు కలిగిన కుటుంబము వారి స్వంత శక్తివల్ల సాగు చేయగలిగిన భూమిని ఎకానామిక్ హోల్డింగుగా తీసుకొని దానికి మూడు రెట్లు భూమిని మాగ్జిమమ్ హోల్డింగుక్రింద ఏర్పాటుచేయాలి. అంతకు అదనంగా ఉన్న భూమిని డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషనుకు అప్పగించి భూమిలేని నిరుపేదలకుగాని అన్ ఎకానమిక్ హోల్డింగ్సు ఉన్నవారికిగాని అందచేయడం చాలా అవసరమని మనవిచేస్తున్నాను. సోషలిస్టు పార్టీ కోరేది కేవలం డ్రాస్టిక్ రిఫారమ్సును మాత్రమే కాదు. దానికి టైమ్ ఫ్యాక్టరుకూడా చాలా ముఖ్యము కాబట్టి ముమ్ముందుగా సంస్కరణలను తీసుకొనిరావలెనని వారికి జ్ఞాపకం చేస్తున్నాను. ప్రభుత్వము సాధించిన సత్కార్యమని చెప్పుకోవడానికి ఒక్క జమీందారీ అబో లిషన్ మాత్రమే కన్పిస్తున్నది. ఐతే ప్రజలదగ్గరకు పోయి అడిగినట్లయితే జమీందారులకన్నా కూడా పేదలమీద పన్నులు హెచ్చుగా వేసినది యీ ప్రభుత్వమని చెబుతారు. గత మూడు సంవత్సరములలో రెవెన్యూ ఆదాయము రూ. 19.82 కోట్ల నుంచి రూ. 32.22 కోట్లవరకూ పెరిగింది. పన్నులను పెంచినందువల్ల వచ్చిన ఆదాయమే ఇదంతా. పన్నులను పెంచడం మాత్రమే కాక ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చలేక పోయింది. 10 రూపాయల లోపు శిస్తును రద్దుచేస్తామని చెప్పిన ప్రభుత్వం దానిని అమలు చేయలేకపోయింది. ప్రకాశంపంతులుగారు 10 రూపాయల లోపు శిస్తును రద్దుచేస్తామన్నారు. కీర్తి కేషులైనవారిని కేవలం ఊహాపదంలో సంస్మరిస్తే సరిపోదని నేను మనవి

చేస్తున్నాను. వారి శరీరాన్ని స్మశానానికి పంపినతర్వాత ఆత్మకోసం ఆరాధన చేసే పద్ధతి మనదేశంలో ఉన్నటువంటిది మంచిదికాదు. వారు చెప్పినదానిని వారిమీద గౌరవం చూపించడానికి ఆచరణలో అమలుచెయ్యాలి. దానివెనకాల ఒక్క సూత్రముకూడా ఉన్నది కాబట్టి నేను మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : ఆయన బ్రతికి ఉన్నప్పుడు ఆయన పరిపాలన తరువాత జరిగిన పద్ధతులలో ఆయనకూడా భాగస్వామి. ఆయనయొక్క ఆశీర్వచనమువల్లే మార్పు జరిగింది.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అందుకోసమే ప్రత్యేకించి జ్ఞాపకం చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : వారి దగ్గర 30 ఏళ్లు ట్రైనింగు అయినాను కనుక వారు ఇచ్చిన స్పిరిట్ నా దగ్గరకే వస్తుంది. ఆ ప్రకారమే చేస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : ఆ స్పిరిట్ వారి దగ్గరకు వస్తుంది కాబట్టి 10 రూ. ల లోపు శిస్తు రద్దుఅవుతుందని నేను ఆశించడానికి అవకాశము కల్పించారని భావిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : వారు యీ మార్పుకు అంగీకరించారని చెబుతున్నాను. అర్థము చేసుకోలేరు, నేను వేసిన విట్‌ను. ప్రకాశంగారు 10రూ.ల లోపు శిస్తు కొట్టేస్తామని అన్నమాట నిజమేకాని తరువాత జరిగిన పరిపాలనలో వారు మా పార్టీ శాసనసభ సభ్యులు, నేను ఆపద్ధతి వద్దని ఎప్పుడైతే నిర్ణయించుకున్నానో అప్పుడు వారి యొక్క ఆశీర్వచనము తీసుకోవడం జరిగింది. మూడు ఏండ్లు గడచినది అనే సంగతి గౌరవ సభ్యులు గుర్తులో పెట్టుకోవాలి.

శ్రీ బి. శ్రీరామమూర్తి : ఆ విషయం వారు తెలియదు. మంత్రిగారి దగ్గరనుంచి ఆ విషయాన్ని నేను తెలుసుకుంటున్నాను. అవుననడానికీ, కాదనడానికీ మధ్య ఆట్టేకాలం కాంగ్రెసువాదులకు పట్టదనే విషయం తిరిగి ఈ రోజున బోధపడింది.

శ్రీ కె. వెంకటరావు : ఇది విజయనగరం బొంకులదిబ్బ కదురా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి : ఇది శాసనసభ, దానికీ దీనికీ ఎంతో తేడా ఉన్నది. కావలిసివస్తే ఋజువుచేయండి.

ఎందుకంటే, ఆంధ్రప్రాంతములో lowest dry rate చూచుకొన్నట్లయితే రెండు అణాలు మాత్రం ఉన్నది. తెలంగాణా ప్రాంతములో చూచినట్లయితే 0-10-3 lowest dry rate ఉన్నది. ఆంధ్ర ప్రాంతములో lowest rate రెండు అణాలు అనంతపురం, బళ్లారి జిల్లాలలో ఉన్నది. తెలంగాణాలో lowest dry rate 0-10-3 ఆదిలాబాదు జిల్లాలో ఉన్నది. అదేరకంగా wet rate చూచినట్లు

యితే, ఆంధ్ర ప్రాంతములో Highest wet rate 14-4-0 తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నది, కాని తెలంగాణాలో Highest wet rate 18-13-9 మెదక్ జిల్లాలో ఉన్నది. Wet మీద lowest rate తీసుకున్నట్లయితే ఆంధ్రలో 1-2-0 కడప జిల్లాలో ఉన్నది, తెలంగాణాలో 6-13-9 ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నది. అందుచేత, ఈ వెనుకబడిన ప్రాంతాలలో పంటలు చాలాతక్కువ పండినప్పటికిని వెనుకబడిన ప్రాంతాల ప్రజలమీద కూడా పన్నుభారము విపరీతంగా యున్నదని మంత్రివర్యులకు మనవిచేస్తూ దీనిని గురించి ప్రభుత్వము ఆలోచించవలసిందని నేను కోరుతున్నాను.

తరువాత బంజరు భూముల distribution విషయంలో ప్రభుత్వము చేస్తున్నటువంటి జాగు చాలా విపరీతంగా ఉన్నది. ఇది తప్పనిసరిగా మరుతుణమే చేస్తామని మొన్ననే మంత్రిగారు హామీ ఇచ్చారు. కాని బీదవాళ్లయిన వారి జనులు భూమిని ముందుగా ఆక్రమించుకొన్నట్లయితే, పెద్దవాళ్లు వచ్చి వారిని ఆ భూమి నుంచి గెంటుతున్నారు. ముందుగా ఆక్రమించకుండా petition పెట్టుకొని కూర్చొన్నట్లయితే, ప్రక్కన ఇంకొకరు వచ్చి దానిని ఆక్రమించుకొంటారు. అప్పుడు ముందుగాఉన్న అతనికే భూమి ఇస్తాము, నీకు అవకాశం లేదు అని చెప్పుతున్నారు. ఇదీ ఉన్న పరిస్థితి.

శ్రీ కె. వెంకటరావు : కోటిపల్లి లంకలో జరిగిందా ఈ పని ?

శ్రీ బి. శ్రీరామమూర్తి : నేను బంజరు భూముల distribution గురించి మాట్లాడుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : అదే కోటిపల్లి లంకలో జరిగిందా ఆవిధంగా అని అడుగుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : కోటిపల్లి లంకలో చాలా చెరువులుంటాయి. అదంతా వారికి తెలుసును. నాకేమి తెలుస్తుంది ? అందుచేత ఈ రకంగా బంజరు భూములు పంపకం జరుగుతున్న సందర్భంలో ప్రతిమారు కూడా తగవులు ప్రతి ప్రాంతములో కూడా జరుగుతున్నాయి. అందుచేత ఏ గ్రామంలో గాని available గా ఉన్నటువంటి బంజరు భూమి ఎంత ఉన్నదో ముందుగా అందరికి తెలిసేటట్లుగా పట్టా నంబర్లతో సహా ప్రకటన చేయాలి. ఇన్ని రోజులకు మించకుండా ఏ గ్రామములో ఉండే బంజరు భూములు ఆ గ్రామములో ఉన్నటువంటి ప్రజలకు అందజేస్తామని ప్రభుత్వము నిర్ణయం చేయాలి. ఆ రీతిగా చేసిన రోజునే తగాదాలు రావని నేను అభిప్రాయపడుతున్నాను.

ఈ సందర్భంలో ఇంకొక విషయము చెప్పవలసి యున్నది. గ్రామ కరణం, గ్రామ మునసబులు తయారుచేసినటువంటి records లో చాలా

భారబాట్లు ఉంటున్నాయి. నిజానికి సాగులో ఉన్నటువంటి భూమి. రైతు దున్నుతున్నటువంటి భూమి వారి పేరున కాకుండా Cultivation register లో ఇంకొకరి పేరున ఉండడం సామాన్యంగా జరుగుతున్న పని. అందుచేత ఈ records అన్నీ revise చేయించడమే కాకుండా ఆ గ్రామములో ఉన్నటువంటి ఒకరిద్దరు మనుష్యులకు ఇవి ఎప్పటికప్పుడు correct చేసే అవకాశము కల్పించాలి. బంజరు భూములు ఉన్న ప్రాంతాలలో ప్రత్యేకించి ఒక అపార సైన్యాన్ని నెలకొల్పి వారికి జీతాలు బత్తాలు ఇచ్చి సామాన్యమైనటువంటి రైతులు భూమిని సాగుచేయలేనటువంటి పరిస్థితులలో ఆ భూమిని వీరిచేత సాగులోకితీసుకరావలెనని, అప్పుడుమాత్రమే extensive cultivation అనేది possible అవుతుందని నేను చెప్పుతున్నాను. తరువాత గ్రామాధికారుల జీతాల విషయములో వారి వారసత్వాలు వదలుకొంటె జీతాలు పెంచడానికి అవకాశాలు ఉంటాయని ప్రభుత్వము చెప్పినట్లు తెలుస్తున్నది. నేను మొన్నటివరకు ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉన్న కారణంచేత జీతము ప్రభుత్వము పెంచలేకపోతున్నారని అనుకున్నాను. కాని ఈనాడు చూస్తే గ్రామాధికారులు తమ వారసత్వాన్ని వదలుకొంటే వారి జీతాలు పెంచగలుగుతారట. ఇది నిజమో కాదో? తెలియదు. నిజం కాదంటే తెలుసుకొంటాను. ఇది ఉద్యోగానికి వారసత్వమో లేక ఊరికి వారసత్వమో నాకు అర్థం కాకుండా ఉన్నది. వారు వారసత్వం వదలుకోవాలంటె ఉద్యోగాన్ని వదలుకోనక్కర లేదు. వారిని అక్కడినుంచి బదలీ చేయవచ్చు కావలసివస్తే. అందుచేత వారసత్వం ఊరికి కాదు. ఇప్పుడు ఒక కమిటీ వేస్తున్నామని ప్రకటించారు. కాని ఇప్పటికి ఆ కమిటీ ఎక్కడా కన్పడలేదు.

శ్రీ కె. వెంకటరావు : రేపు మధ్యాహ్నం కనపడుతుంది.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అవును. ఈకమిటీలు అప్పుడప్పుడు కనబడుతూ ఉంటాయి. మళ్ళీ మాయమైపోతూ ఉంటాయి, అందుచేతనే ప్రజలకుకూడ వీటి మీద నమ్మకంలేకుండా అయిపోయింది.

శ్రీ కె. వెంకటరావు : నేను ఒక ప్రశ్న వేస్తున్నాను గౌరవసభ్యుణ్ణి. 'Village officers తయారుచేసిన accounts ను మార్చివేయండి. వీరలకు అపకారం జరుగుతూందని' చెప్పారు. తరువాత మార్చుకొన్నారు. ఈ రెంటిని సమన్వయం చేస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి : అవేక భారబాట్లు చేస్తారు. దానికి ఇది punishment కాకూడదు అని నా స్పష్టమైన అభిప్రాయము. దీనికదే ఆలోచన చేయవలసియుంటుంది. గ్రామోద్యోగస్తుల జీతాలను పెంచేందుకు ప్రభుత్వము

ప్రయత్నించవలెనుగాని వారి ఆందోళనను బెదరింపులతోగాని, దుర్మార్గాలతో గాని అణచిపెట్టడానికి ప్రయత్నం చేయకూడదు.

శ్రీ కె. వెంకటరావు : దుర్మార్గమంటె ఏమిటి? కర్రతో వారిని కొడు తున్నారా ?

శ్రీ బి. శ్రీరామూర్తి : దుర్మార్గమంటె సన్మార్గము కాదని నాఉద్ధి ప్రాయము.

మిస్టర్ స్పీకర్ : ఈసంభాషణచాలు. శ్రీరామమూర్తిగారి ఉపన్యాసం ముగిసింది. ఇంతటితో నేటిసమావేశం పూర్తి అయింది. రేపు మళ్ళీ 8-30 గంటలకు సమావేశమవుతాము.

The House then adjourned till Half Past Eight of the Clock On Friday, the 19th July 1957.